నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## ప్రకాశం | బాపట్ల
శుక్రవారం 23 ఆగస్టు 2024 పేజీలు 8


పశ్చిమ ప్రాంతాన్ని హార్టికల్చర్ కేంద్రంగా మార్చాలి: కలెక్టర్ 3లో...

## ఎన్ఎస్‌పి కాలువ మురుగునీటిపై మంత్రి గొట్టిపాటి ఆరా



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని ఎన్నెస్పీ కాలువ మురుగునీటి నిల్వపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆరా తీశారు. భారీగా పేరుకున్న మురుగునీటితో దోమల వ్యాప్తి, రోగాల విస్తరించే అవకాశం ఉందని స్థానికులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గురువారం ఉదయం ఆయిల్ మిల్లు రోడ్డులో జరిగిన గృహప్రవేశానికి ఆయన హాజరయ్యారు. మురుగుకాలువ వెంబడి ప్రయాణించిన ఆయన దారి వెంబడి నిలిచిన మురుగునీరు, దాని పక్కనే నివాసగృహాలను గుర్తించారు. ఈ మురుగు విషయమై పలువురు స్థానికులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పట్టణం నుంచి అద్దంకి మేజరు కాలువ ఏర్పడిందని, మూడు దశాబ్దాల క్రితం సాగర్ నీరు ప్రవహించిందని చెప్పారు. ఇపుడు నీరు ప్రవహించకపోవటంతో కాలువకు ఇరువైపులా నివాసగృహస్తుల మురుగునీరు కాలువలోకి చేరి నిల్వఉందని చెప్పారు. పురపాలక నిధులతో అనేక పర్యాయాలు మరమ్మతులు, పూడికతీతలు జరిపించారని, అయినప్పటికీ ఫలితంలేకుండా పోయిందని చెప్పారు. ఈవిషయమై అటు పురపాలక, ఇటు ఎన్ఎస్‌పి అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటానని స్థానికులతో మంత్రి వ్యాఖ్యానించారు.

# ఒంగోలులో ఎయిర్ పోర్టు



అల్లూరు, ఆలూరు ప్రాంతాల్లో భూముల పరిశీలన

జెసి అధ్యక్షతన భూసేకరణపై సమీక్షా సమావేశం

జిల్లావాసుల కలను సాకారం చేస్తాం: ఎంపి మాగుంట

ఒంగోలుకు ఎయిర్‌పోర్టు అవసరం: ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎయిర్ పోర్టులు, పోర్టుల వంటి మౌలిక సదుపాయాల విస్తరణతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఒంగోలులో ఎయిర్ పోర్టు నిర్మాణానికి సంబంధించి భూసేకరణపై గురువారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపితో పాటు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. ఒంగోలు ఎంపి మాగుంట



శ్రీనివాసులురెడ్డి విలేకరులతో మాట్లాడుతూ తాను 2004లోనే ఒంగోలులో ఎయిర్ పోర్టు నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదించానని తెలిపారు. ఒంగోలు ప్రాంతానికి ఎయిర్ పోర్టు చాలా అవసరమన్నారు. ఈ ప్రాంతంలో గ్రానైట్, ఆక్వా, పొగాకు పరిశ్రమలు ఉన్నాయని చెప్పారు. ఎయిర్ పోర్టు నిర్మాణానికి సంబంధించి కొత్తపట్నం మండల పరిధిలోని అల్లూరు, ఆలూరు ప్రాంతాల్లో భూమిని కూడా గుర్తించడం జరిగిందన్నారు. కొన్ని కారణాల వల్ల అప్పట్లో ఎయిర్ పోర్టు నిర్మాణం సాధ్యం కాలేదన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

మిగతా 3లో



## గ్రామ సచివాలయంలో ఇసుక బుక్ చేసుకోవాలి

ఉచిత ఇసుక విధానం సెప్టెంబరు 11 నుంచి అమలు

ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 18004256032

జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి, ఎస్పీ తుషార్‌డూడి

బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉచిత ఇసుక విధానం అమలుపై బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి ఆధ్వర్యంలో ఇసుక రవాణాదారులు మధ్యవర్తులు వసూలు చేసే అధిక రేట్ల గురించి వాహనాల సీజ్‌లు, కేసు బుకింగ్‌లతో సహా కఠినమైన చర్యలకు ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఇసుక లభించు ప్రదేశాల గురించి ఇసుక లభ్యమయ్యే పరిణామం గురించి వివరించారు. నేటి నుంచి స్టాక్ పాయింట్లు వద్ద ఇసుక బుకింగ్‌కు అనుమతి లేదనందున గ్రామ సచివాలయంలో ఇసుక బుక్ చేసుకోవాలని తెలిపారు. గ్రామ వార్డు సచివాలయం పేరు ఇసుక స్టాక్ యాడ్ పేరు జోడించాలి. తమ్మవరం అనమనమూరు, తిమ్మాయిపాలెం, మార్టూరు- 1, ఇసుక వినియోగదారుల పైన పేర్కొన్న గ్రామ సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ సంప్రదించి ఆధార్, మొబైల్, ఇసుక చేరవేయవలసిన గమ్యస్థానం తెలిపిన పిదప డిజిటల్ అసిస్టెంట్ సదరు గమ్యస్థానమునకు ఇసుక రవాణా చేయుటకు చెల్లించవలసిన

మిగతా 3లో

## ఉచిత ఇసుక విధానం పకడ్బందీగా అమలు

సెప్టెంబర్ 11 నుంచి జిల్లాలో నూతన ఉచిత ఇసుక విధానం

ప్రస్తుతం జిల్లాలో మూడు స్టాక్ పాయింట్ల ద్వారా ఇసుక పంపిణీ

ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నంబర్లు 18005994599, 6281799518

మీడియాతో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ఉచిత విధానాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: ఎస్పీ ఏఆర్ దామోదర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో ఉచిత ఇసుక విధానాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. గురువారం ఎస్పీ ఏ.ఆర్. దామోదర్‌తో కలసి ప్రకాశం భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లాలో ఉచిత ఇసుక పంపిణీ గురించి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 11న నూతన ఉచిత ఇసుక విధానం వస్తుందన్నారు. అప్పటి వరకు ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉచిత ఇసుక పంపిణీకి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో మూడు స్టాక్ పాయింట్ల ద్వారా ఇసుక పంపిణీ జరుగుతుందన్నారు. జిల్లాలో 4 వేల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని చెప్పారు. అవసరమైన పక్షంలో పొరుగు జిల్లాల నుంచి ఇసుక పంపిణీకి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇసుక కావాల్సిన వారు స్టాక్ పాయింట్ సమీపంలోని సచివాలయంలో ఇసుక బుక్ చేసుకోవాలన్నారు. ఇసుక లోడింగ్, రవాణాకు సంబంధించి ఒక ఇన్ వాయిస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇసుక లోడింగ్ కు సంబంధించి నిర్దేశించిన సమయానికి మాత్రమే వాహనాలు స్టాక్ పాయింట్ వద్దకు

మిగతా 3లో

## ప్రజలు ఛీత్కరించిన నీచ నేత జగన్

జగన్ మాటలు నమ్మడానికి జనం అమాయకులు కాదు

టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ ధ్వజం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : విశాఖ ఫార్మాసిటీలో దురదృష్టవశాత్తు జరిగిన ప్రమాదాన్ని కూడా జగన్మోహన్‌రెడ్డి రాజకీయాలకు వాడుకోవడం అతని నీచ మనస్థత్వాన్ని తెలియజేస్తుందని జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ జెడ్పీ ఛైర్మన్ నూకసాని బాలాజీ ఒక ప్రకటనలో మండిపడ్డారు. 17 మంది మృతి చెందడం, 36 మంది గాయపడటం రాష్ట్రంలోని ప్రతిఒక్కరినీ కలచివేసిందన్నారు. తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మృతుల కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారన్నారు. అంతేకాకుండా ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల చొప్పున పరిహారం ప్రకటించారని తెలిపారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ.50లక్షలు, స్వలంగా గాయపడిన వారికి రూ.25లక్షలు ప్రకటించారని, ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని భరోసా కల్పించారన్నారు. విశాఖ పాలిమర్స్ బాధితులకు న్యాయం చేయాలని సోషల్ మీడియాలో పోస్టు పెట్టినందుకు గుంటూరుకు చెందిన రంగనాయకమ్మపై జగన్ కేసులు పెట్టి వేధించిన విషయం ఇంకా మర్చిపోలేదన్నారు. విశాఖలో దళిత డాక్టర్ సుధాకర్‌ను కరోనా సమయంలో మాస్క్ అడిగిన పాపానికి నడిరోడ్డుపై చేతులు వెనుకకు విరిచి పోలీసుల చేత కొట్టించాడని, మానసిక వేదనతో సుధాకర్ చనిపోవడానికి కారణమయ్యాడని తెలిపారు. అప్పుడు సుధాకర్ కుటుంబాన్ని జగన్ ఎందుకు పరామర్శించలేదన్నారు. రాష్ట్రంలో ఎంతోమంది

మిగతా 3లో

# రక్తదాన శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పద్మ విభూషణ్ గ్రహీత, సినీ రంగా అగ్ర కథానాయకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ కేంద్రమంత్రి కొణిదెల శివశంకర వరప్రసాద్ అలియాస్ మెగాస్టార్ చిరంజీవి 69 వ జన్మదినం సందర్భంగా బాపట్ల చిరంజీవి యువత ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాల నందు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ముఖ్య అతిథిగా విచ్చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేను కూడా చిరంజీవి కి అభిమాని నేనని,వారు చేసే సేవాకార్యక్రమాలు ఎందరికో స్ఫూర్తి అని, ప్రభుత్వ ఆసుపత్రి లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి పేద ప్రజలకు అండగా




నిలిచారని,చిరంజీవి ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన చిరంజీవి యువత జిల్లా నాయకులు విష్ణుమొలకల చంద్రమోహన్, శాంతం సర్కార్, నిశ్చల దాసు,గొట్టిపాటి శ్రీకృష్ణ, మడసాని బాలాజీ, ఇక్కుర్తి అజయ్, యాసం రాజా రమేష్, సంగీతం ఏసోబు, డి.హెచ్.బెంజి, తోట సందీప్, దొంతిబోయన గంగారెడ్డి అభిమానులు పడమటి ధర్మారావు, మాడా రామకృష్ణ, తిమ్మన శేషు, కంచర్లపల్లి నరేంద్ర,చిరంజీవుల లక్ష్మణ్, 8నరసింహా తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## వధూవరులను అశీర్వదించిన ఎమ్మెల్యే నరేంద్రవర్మరాజు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం దాస్ నగర్ చెందిన మేకల యేసోబు కుమారుడు వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని వధువరులు రవి కుమార్,పావని లను బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు ,జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి ,మాజీ జడ్పీటీసీ గంపుల కన్నయ్య ,పిట్ల వసంతరెడ్డి ,నక్కల వెంకటస్వామి, తెలుగుదేశం,జనసేన,బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పిట్టు వారి వివాహ వేడుకలో ముఖ్యఅతిథిగా తాండ్ర



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం వివేకానంద కాలని లోని ఫంక్షన్ హాల్ లో జరిగిన మాజీ సైనికుడు పీట్టు విజయ్ గిరిధర్ రెడ్డి- అంబికా నాగలక్ష్మి రెడ్డి ల వివాహ రిసెప్షన్ వేడుకలలో పాల్గొని వధూవరు లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ జేసిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు. కార్యక్రమంలో బాప ట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషారెడ్డి, కార్యదర్శి సయ్యద్ అఖిల్, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరిరావు, సీనియర్ మాజీ సైనికులు డి వెంకటేశ్వర్లు, బక్కా రామ కృష్ణా రెడ్డి, షేక్ కరిముల్లా, రుక్మదర రావు, రాంప్రసాద్ రెడ్డి, బసివి రెడ్డి మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడికి తోటి పాత్రికేయులు సాయం



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రముఖ దినపత్రిక విలేకరి సుభాని అనారోగ్యంతో గుంటూరులోని ప్రైవేట్ ఆస్పత్రి లో చికిత్స పొందుతున్నట్లు తెలుసుకున్న బాపట్ల జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గురువారం ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. సుభానికి యూనియన్ తరపున ఆర్థిక సాయం అందజేశారు.త్వరగా కోలుకొని ఆరోగ్యంతో ఇంటికి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు బొద్దుకూరి ధనరాజు, కార్యదర్శి గోపిశెట్టి రాఘవేంద్రరావు, గౌరవ సలహాదారు ఉప్పాల శ్రీనివాసరావు, సభ్యులు శీలం సాగర్,మార్పు ఆనంద్,తదితరులు ఉన్నారు.

## ఇంకొల్లువారిపాలెంలో శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట



నగరం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నగరం శివారు ఇంకొల్లువారిపాలెంలో శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహో త్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. గురువారం గ్రామ స్తులు ఏర్పాటు చేసిన 8 అడుగుల విగ్రహానికి పూజారి కస్తూరి భాస్కరరావు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి ప్రతిష్టించారు. అధిక సంఖ్యలో భక్తులు తెల్లవారు ఝాము నుంచే ఈ ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## పంచాయతీ నిధులతో ట్రాక్టర్లు కొనుగోలు చేయలేదు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామపంచాయతీకి అవసరమైన ట్రాక్టర్లను పంచాయితీ నిధులతో కొనుగోలు చేయటం జరుగలేదని పంచాయతీ కార్యదర్శి కోట శ్రీనివాసరావు గురువారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పంచాయతీ నిధులతో కొనుగోలు చేయని ట్రాక్టర్లకు,నిధులు స్వాహా అయినట్లు వార్తా పత్రికలో వచ్చిన వార్త అసత్యమని ఆయన తెలిపారు.2018లో గుంటూరు జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంఘం వారు ప్రభుత్వ రాయితీపై పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు రెండు ట్రాక్టర్లను మంజూరు చేసి సప్లై చేసిన మాట వాస్తవమన్నారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది లో ఎవ్వరికి డ్రైవింగ్ లైసెన్స్ ల అర్హత లేని కారణంగా పంచాయతీ పాలకవర్గం బయట వారికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు.ఈనేపథ్యంలో ప్రభుత్వంవారు రుణప్రాతిపదికన బయటి వ్యక్తులైన లబ్ధిదారులకు ట్రాక్టర్లను మంజూరు చేసి ఉన్నదన్నారు.సదరు లబ్ధిదారులను విచారించగా,ఆనాడు దరఖాస్తు చేసుకున్న విషయం వాస్తవమేనని,ప్రభుత్వ రుణ బాకీలను లబ్ధిదారులైన వారే స్వయంగా చెల్లించుతామని,ఆమేరకు గుంటూరు జిల్లా షెడ్యూల్ కులాల సేవా సహకార సంఘం వారికి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చి ఉన్నారని ఈవో పేర్కొన్నారు.ఈట్రాక్టర్ల విషయంలో గ్రామపంచాయతీ రికార్డులు పరిశీలించగా,ట్రాక్టర్లకు పంచాయితీ నిధులు చెల్లించలేదని,పంచాయతీ నిధులు ఎటువంటి దుర్వినియోగం కాలేదని,ఈమేరకు ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## మొక్కలు మానవ జాతి జీవన అంతర్భాగాలు: పి ప్రసూన రాణి



బాపట్ల,మేజర్‌న్యూస్: మొక్కలు మానవ జాతి జీవన అంతర్భాగాలని, వాటిని కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి పౌరుడి పై ఉంటుందని, అవి లేనిదే మానవ మనుగడ అసాధ్యమని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. పి. ప్రసూన రాణి అన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టిన అనంతరం ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తల్లులను గౌరవించేలా అమ్మ పేరుతో ఒక మొక్క (ఏక్ పేడ్ మా కే నామ్) నాటి, దాని పరిరక్షణ బాధ్యత వహి ంచాలని చాటిన ప్రధాని నరేంద్ర మోది పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుత వాతా వరణ పరిస్థితుల దృష్ట్యా చెట్ల పెంపకం అనివార్య మని, వాటి మనుగడ పట్ల ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టాల న్నారు. కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి మొక్కలు నాటుటకు మించిన ప్రత్యామ్నాయం లేదన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్. ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారులు డా.కె.శ్రీనివాస రావు, డా.ఎం. శ్రీనివాసరావు, డా. కె.విజయ్ ప్రకాష్, డా. ఎం.సంధ్య నిర్వహించగా బోధన బోధనేతర సిబ్బంది, బి.యస్సీ విద్యార్థినీ విద్యార్థులు పలు మొక్కలను నాటినట్లు ఆమె వెల్లడించారు.

## నూతన మీటింగ్ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ శంకుస్థాపన



బాపట్ల, మేజర్‌న్యూస్: ఎన్జీవో హోమ్ ప్రాంగణంలో బాపట్ల యూనిట్ అధ్యక్షులు పి. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు గురువారము నూతన మీటింగ్ హాలు, షాపింగ్ కాంప్లెక్స్ పునర్ నిర్మాణం చేయుట కొరకు శంకుస్థాపన చేశారు.అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఏపీ ఎన్జీవో అసోసియేషన్ వారికి అన్ని విధాల సహాయ సహకారములు అందిస్తానని తెలియజేశారు. ఏపీ ఎన్జీవో అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షులు శివారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు అనుకూల ప్రభుత్వం అని ఎన్జీవో నాయకత్వానికి ముఖ్యం గా బాపట్ల ఎన్జీవో సంఘమునకు శాసనసభ్యులు సహాయ సహకారాలు అందించడం చాలా హర్షిం చవలసిన విషయం అని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మున్సి పల్ కమిషనర్ వి. నిర్మల కుమార్, ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర నాయకులు సిహెచ్. పురు షోత్తం నాయుడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఏ. విద్యాసాగర్ అధ్యక్షులు పశ్చిమ కృష్ణ, జి. శ్రీని వాసరావు గుంటూరు జిల్లా అధ్యక్షులు, ఎస్ . సతీష్ కుమార్ గుంటూరు జిల్లా కార్యదర్శి, షేక్ నాగూర్ షరీఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జి. ఇసాక్ కార్యదర్శి, డివిఎస్. నాగరాజు సహ అధ్యక్షులు, పి .వి .ఎస్. రాయుడు కోశాధికారి, ఏ . పరిశుద్ధరావు, బి. ప్రసాదరావు, యు. నరసింహారావు, సయ్యద్ గయాజ్ సంయుక్త కార్యదర్శి, ఇ.వి. నాగేశ్వరరావు, సరళకుమారి, వెంకటేశ్వరమ్మ, సునంద తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవి పుట్టిన రోజు వేడుకలు



నగరం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నగరం మెయిన్ సెంటర్లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పద్మవిభూషణ్ చిరంజీవి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం మండల జనసేన, తెలుగుదేశం పార్టీల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సినీ రంగంలో మకుటంలేని మహారాజుగా, తిరుగులేని హీరోగా చిరంజీవి వెలుగొందారని పలువురు కొనియాడారు. అనంతరం కేక్‌కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గోపరాజు ఉదయ్‌కృష్ణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చింతల సుబ్బారావు, ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన వ్యక్తి దేవుడితో సమానం

-జనసేన నేత వూసా రాజేష్.



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఆపదలో ున్న ఆపన్నులను ఆదుకున్న ప్రతి వ్యక్తి దేవునితో సమానమని వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వూసా రాజేష్ అన్నారు.ప్రముఖ తెలుగు చలనచి త్ర హీరో,మెగాస్టార్,పద్మశ్రీ కొనెదల చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా పలువురు జనసేన పార్టీ నేతలు రక్తదానం చేశారు.ఈ నేపథ్యంలో వూసా రాజేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ వేమూరు మండలం ఉపాధ్యక్షులు దాది సీతారామయ్య 18వ సారి రక్త దానం చేశారు.ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ నిత్యం అనేకమంది ఆరోగ్యరీత్యా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అటువంటి రక్తహీనత కలిగిన వారికి చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ఆదుకోవడం అభినంద నీయమన్నారు. ప్రతి ఒక్కరూ సంవత్సరానికి ఒక్కమారైన రక్తాన్ని దానం చేసి సమాజంలోని ప్రజానీకానికి తోడ్పడాలని ఆయన కోరారు.

## 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి శంఖుస్థాపన



నగరం, మేజర్‌న్యూస్: రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ నేడు అనగా శుక్రవారం మండల పరిధిలోని ధూళిపూడిలో నిర్వహించే వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ధూళిపూడిలో ఉదయం 11 గంటలకు 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి శంఖుస్థాపన, 12 గంటలకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నందున రేపల్లె ఆర్డీఓ హేలాషారోన్ గురువారం సభా ఏర్పాట్లను పరిశీలించారు. రెవెన్యూ, పంచాయితీ సిబ్బందితో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించి కార్యక్రమాల్లో తీసికోవాల్సిన చర్యల గురించి నిశానిర్దేశం చేశారు.

# పలు వివాహ వేడుకలకు హాజరైన మంత్రి గొట్టిపాటి





పంగులూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్ మండలంలోని పలు గ్రామాల్లో వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. జెపంగులూరు మండలం కొండమంజు లూరు గ్రామ వాస్తవ్యులు సందిపాగు ఏషయ్య శ్రీమతి సుజాత దంపతుల కుమారుని వివాహం సందర్భంగా హాజరై వరుడు నాని యశ్వంత్‌లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. భగవాన్ రాజుపాలెం గ్రామంలో గుంటుపల్లి చంద్రారావు అంజలి దంపతుల కుమారుని వివాహం పురస్కరించు కొని హాజరై వరుడు చి॥:-ముఖేష్‌కు వివాహమహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జాగర్లమూడివారి పాలెం వాసి జాగర్లమూడి ఆంజనేయులు శ్రీమతి అనంతలక్ష్మీ దంపతుల కుమారుని వివాహం సందర్భంగా హాజరై వరుడు చి॥:-దినేష్ వెంకటసాయి'కు ఆశీస్సులు తెలిపారు. పంగులూరు గ్రామంలో బాచిన వెంకట సుబ్బారావు శ్రీమతి శైలజ దంపతుల కుమార్తె వివాహం పురస్కరించుకుని హాజరై వధువు చిలసౌ:- సాయిలక్ష్మి'కు ఆశీస్సులు తెలియజేశారు



# పశ్చిమ ప్రాంతాన్ని హార్టీ కల్చర్ కేంద్రంగా మార్చాలి :కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాను, ముఖ్యంగా పశ్చిమ ప్రాంతాన్ని హార్టీకల్చర్ కేంద్రంగా మార్చడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఈ దిశగా మండలాలవారీగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె ప్రకాశం భవనంలో హార్టీ కల్చర్, మైక్రో ఇరిగేషన్‌శాఖలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. జిల్లాలో సాగవుతున్న ఉద్యాన పంటల విస్తీర్ణం, వీటి విస్తీర్ణాన్ని పెంచేందుకు ఉన్న అవకాశాలు, రైతులకు సబ్సిడీపై ఇస్తున్న పరికరాలు, పథకాలపై ఆమెకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ సాగులో ఎదురవుతున్న ఇబ్బందులను అధిగమించేలా రైతులకు అవసరమైన సూచనలు, సాంకేతిక సలహాలు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి అధికారులు ఇచ్చేలా చూడాలని ఆదేశించారు. ఈ దిశగా అధికారుల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు.

వచ్చే ఐదేళ్లలో ఉద్యాన పంటల సాగులో ప్రకాశం జిల్లా ఏవిధంగా ముందడుగు వేయాలో ఈ నెలాఖరు నాటికి ప్రణాళికలు రూపొందించి తనకు సమర్పించాలని ఆమె చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన అధికారి గోపీచంద్, ఏ.పి.ఎం.ఐ.పి. పి.డి. పి.వి.రమణ, ఎం.హెచ్.ఒ.లు, ఎం.ఐ.ఏ.ఓ.లు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమావేశాలను జయప్రదం చేయండి




ఒంగోలు, మేజర్‌న్యూస్ : వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర విస్తృత సమావేశాలు ఆగస్టు 29, 30 తేదీలలో ఒంగోలులో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు తెలియజేశారు. గురువారం స్థానిక సుందరయ్య భవన్లో ప్రజా సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ సమావేశాలకు రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి 200మంది ప్రతినిధులు హాజరవు తున్నారని, ముఖ్యఅతిథులుగా జాతీయ అధ్యక్షులు, మాజీ ఎంపీ ఏ.విజయ్ రాఘవన్, ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ పాల్గొంటారని తెలిపారు.

రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న భూమి, వేతనాలు, ఉపాధి, సామాజిక సమస్యలు, నివాస ప్రాంతాల్లోని మౌలిక సౌకర్యాలు తదితర సమస్యల పరిష్కారం కోసం చేపట్టాల్సిన ఉద్యమాల గురించి ఈసమా వేశాల్లో చర్చిస్తామని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ ఈ సమావేశాల జయప్రదానికి వివిధ ప్రజాసంఘాలతో నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ రెండు రోజుల సమావే శాలు సుందరయ్య భవన్‌లో జరుగుతాయని, 29వ తేదీ ఉదయం 9.30 గంటలకులో ప్రారంభ సభ జరుగుతుందని తెలిపారు.

ఈ సమావేశంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు సయ్యద్ హనీఫ్, చీకటి శ్రీనివాసరావు, జి. శ్రీనివాసులు, జీ.రమేష్, బి.రఘురాం, వి.బాలకోటయ్య, టి. తిరుపతిరావు, పి.కల్పన, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కేజీ మస్తాన్, వెల్లంపల్లి ఆంజనేయులు, కే.వెంకటే శ్వర్లు, ఉబ్బా వెంకటేశ్వర్లు, తంబి శ్రీనివాసులు, సయ్యద్ హుస్సేన్, బి.వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయంలో ఇసుక బుక్ చేసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి** ధరలను తెలియజేస్తారు. ఇసుక వినియోగదారులు నిర్ణీత మొత్తం డిజిటల్ మోడ్‌లో మాత్రమే చెల్లించవలెను. నగదు లావాదేవీలు అనుమతించబడవు. నిర్ణీత మొత్తం చెల్లించిన తర్వాత డిజిటల్ అసిస్టెంట్ ఇన్వాయిస్ అందజేస్తారు. ప్రజలు ఫిర్యాదులను రాష్ట్రస్థాయి టోల్ ఫ్రీ 1800-599-4599 నెంబర్ ద్వారా సంప్రదించవచ్చు. ఈమెయిల్ ఐడి dmgapsandcomplaints@yahoo.com జిల్లాస్థాయి టోల్‌ఫ్రీ నెంబర్ 1800- 425 -6032 ఈమెయిల్ ఐడి dmgobapatlasandcomplaints@myyahoo.com తెలియజేయ వచ్చు. జిల్లాలో ఇసుక నిల్వలు తగినంత లేకపోవడం వల్ల ఇసుక కావాల్సిన వినియోగదారులు సమీప గుంటూరు జిల్లా నందుగల ఈ కింద పేర్కొన్న స్టాక్ పాయింట్లు వద్ద నుంచి పొందగలరు. కొల్లిపర 10239 మెట్రిక్ టన్నులు, మున్నంగి 11396 మెట్రిక్ టన్నులు, గుండిమెడ 2413 మెట్రిక్ టన్నులు, తల్లాయపాలెం 2,95,154 మెట్రిక్ టన్నులు, లింగాయపాలెం 1,94,152 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయి. మొత్తంగా 513354 మెట్టనులు గుంటూరు జిల్లా నందు ఉన్నాయని తెలిపారు. బాపట్ల జిల్లాలో గాజుల లంక జువ్వలపాలెం నందు గల ఇసుకరీచ్ నుండి అక్టోబర్ 15 నుంచి ఇసుక సరఫరా జరుపుతున్నారు. ఈ రెండు రీచ్ లందు సుమారు 1,50,000 టన్నులు అందుబాటులోకి వస్తాయన్నారు. కొత్తగా ఆధునికరించిన ఇసుక విధానం సెప్టెంబరు 11 నుంచి అమలు అవుతుందని తెలిపారు.

## ఒంగోలులో ఎయిర్ పోర్టు

**మొదటి పేజీ తరువాయి** రాష్ట్రంలో కొత్తగా 7 ఎయిర్ పోర్టుల నిర్మాణం గురించి ప్రస్తావించారని, ఇందులో ఒంగోలు కూడా ఉందన్నారు. దీనిపై జాయింట్ కలెక్టర్ గతంలో ప్రతిపాదించిన 723ఎకరాల భూమిని పరిశీలించడం జరిగిందన్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన అడ్డంకులను అధిగమించి ఒంగోలువాసుల ఎయిర్‌పోర్ట్ కలను నిజం చేస్తామన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ఒంగోలు నగరానికి కేవలం అయిదు కిలోమీటర్ల దూరంలోనే ఎయిర్ పోర్టు నిర్మాణానికి అవసరమైన భూములు ఉన్నాయని చెప్పారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. విశ్వేశ్వరరావు, ఆర్.డి.ఓ. జి.వి.సుబ్బారెడ్డి, కొత్తపట్నం తహసిల్దార్ మధుసూదన్‌రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత ఇసుక విధానం పకడ్బందీగా అమలు

**మొదటి పేజీ తరువాయి** రావాలన్నారు. రవాణాకు సంబంధించి ట్రాక్టర్లు, లారీలకు వాటి కేటగిరి వారీగా నిర్దిష్ట చార్జీలను నిర్ధారించామన్నారు. అనధికారికంగా ఇసుక తవ్వినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఉచిత ఇసుక పంపిణీపై ప్రజలు ఫిర్యాదు చేయడానికి టోల్ ఫ్రీ నంబర్లు 1800 599 4599 లేదా 6281799518 అందుబాటులో ఉన్నాయని చెప్పారు. జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉచిత ఇసుక విధానానికి తూట్లు పొడవడానికి ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, వారిపై పీ.డి. యాక్ట్ కింద చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, ఏఎస్పి కె. నాగేశ్వరరావు, గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ జగన్నాథరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలు ఛీత్కరించిన నీచ నేత జగన్

**మొదటి పేజీ తరువాయి** జగన్ అరాచకాలకు బల్కెపోయారని, ఆ ఉసురు తగిలే గత ఎన్నికల్లో నామరూపాలు లేకుండా పోయాడని విమర్శించారు. కచ్చులూరులో బోటు ప్రమాదం జరిగితే 20 రోజులైనా మృతదేహాలను బయటకు తీయించలేకపోయారని, అప్పుడు కూడా 20 మందికి పైగానే చనిపోయారని, అప్పుడు బాధితులకు జగన్ ఎంత పరిహారం ఇచ్చారో చెప్పాలన్నారు. ఇలా చెప్పుకుంటే పోతే ఎన్నో ఉన్నాయన్నారు. రాష్ట్రంలోని వ్యవస్థలన్నింటినీ జగన్మోహన్‌రెడ్డి నాశనం చేశారన్నారు. ఒకవైపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నీ చక్కదిద్దుకుం టూ వస్తుంటే మరోవైపు జగన్ కుట్ర రాజకీయాలకు తెరలేపుతున్నాడని ఆరోపించారు. జగన్ మాటలు నమ్మే స్థితిలో జనం లేరన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా వెంటనే స్పందించే వ్యక్తి చంద్రబాబునాయుడు అని స్పష్టం చేశారు.

## 25న జీవశాస్త్ర ఉపాధ్యాయులకు శిక్షణ

ఒంగోలు మేజర్‌న్యూస్: జిల్లాలోని జీవ శాస్త్ర ఉపాధ్యాయులకు క్రొత్త పాఠ్య గ్రంథం, సిబిఎస్‌ఈ, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల బోర్డ్ నిర్వహించబోవు పరీక్షా విధానాలను గూర్చి తగిన సూచనలతో కూడిన శిక్షణను అందించడం కోసం ఆంధ్రప్రదేశ్ జీవ శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ప్రకాశం జిల్లా యూనిట్ ఆగస్టు 25 ఆదివారం ప్రకాశం భవనంలోని స్పందన హాల్ (పీజీఆర్ఎస్ హాల్)లో 9గంటల నుండి 4 గంటల వరకు నిర్వహించబడు తుందని జిల్లా విద్యాశాఖాధికారిణి డి సుభద్ర తెలిపారు. రాష్ట్ర స్థాయి రిసోర్స్ పర్సన్లు, ఎస్‌సిఈఆర్‌టి౹ు చెందిన అధికారుల చేత మార్గదర్శనం చేయబడుతుంది. జిల్లాలో పనిచేస్తున్న జీవశాస్త్ర ఉపాధ్యా యులు అందరూ ఈ కార్యక్రమానికి హాజరు అయి, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ జీవశాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ప్రకాశం జిల్లా యూనిట్ బాధ్యులు జీ.నివేదిత, జి.సూర్యనారాయణ, చల్లా మురళిల ఆధ్వర్యంలో జరుగుతుందని పేర్కొన్నారు.

## జగన్మోహన్ రెడ్డిని కలిసిన పేర్లి నాని



చీరాల, మేజర్‌న్యూస్: నాని ప్రజా నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆయన అధికారంలో లేని లోటు నేడు రాష్ట్ర ప్రజలకు కనబడుతుందని పేర్లి నాని అన్నారు. బుధవారం వైఎస్ఆర్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర ఎస్సి సెల్ సంయుక్త కార్యదర్శి పేర్లి నాని, శీలం చంటి, డాక్టర్ అమృతపాణి, యువసేన కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ జనరంజకంగా పాలించిన జగనన్న తమ అభిమాన నాయకుడని ఆయనను కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.

# మహిళలను పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించాలి

### కలెక్టర్ మురళి





బాపట్ల మేజర్‌న్యూస్: పొదుపు సంఘాలలోని మహిళల ఆర్థిక అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రధానమంత్రి ఉపాధి హామీ పథకం అమలు తీరుపై డి ఆర్ డి ఏ, బ్యాంక్ అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్ లో సమావేశం జరిగింది. ఔత్సాహిక మహిళ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించి పరిశ్రమల స్థాపనకు సహకరించాలని కలెక్టర్ చెప్పారు. పి ఎం ఈ జి పి పథకం కింద 394 యూనిట్లు స్థాపించాలని లక్ష్యం చేరుకోవాలన్నారు. పరిశ్రమల స్థాపనకు బ్యాంక్ అధికారులు విస్తృతంగా రుణాలు ఇచ్చి సహకరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన మాదిరిగా 100 రోజులలో చేరుకోవలసిన లక్ష్యాలపై ప్రణాళికలు రూపొందించాలన్నారు. వంద రోజులలో 1,961 సంఘాల మహిళలకు రూ.1,961 లక్షల రుణాలు ఇవ్వాలని బ్యాంకు అధికారులలను ఆయన ఆదేశించారు. డి ఆర్ డి ఏ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పక్కాగా చేపట్టాలన్నారు. తద్వారా మహిళ పారిశ్రామికవేత్తలు వెలుగులోకి వస్తారని, అనుకున్న లక్ష్యాలు చేరుకోవడం సాధ్యమవుతుందన్నారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఏ పి డి వై పిచ్చిరెడ్డి, పరిశ్రమల శాఖ అధికారి వై రామకృష్ణ, ఎల్ డి ఎం శివకృష్ణ , బ్యాంక్ అధికారులు, డి ఆర్ డి ఏ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రియ ఏజెన్సీ కార్ కేర్ స్టూడియో, గ్యారేజీను
# ప్రారంభించిన మాగుంట, దామచర్ల





ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులో దక్షిణ బైపాస్ వద్ద పొగా కు బోర్డు ప్రక్కన శ్రీ ప్రియ ఏజెన్సీ కార్ కేర్ స్టూడియో అండ్ గారేజీ ప్రారంభోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ హాజరైయ్యారు. ముందుగా నిర్వహకులు అతిథులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపారం దినదినా భివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు, అయినా బత్తి న ఘన శ్యామ్, తాతా ప్రసాద్. తదితర నాయకులు పాల్గొన్నారు.

## సీతారామదేవస్థానం భూమి పూజలో ఎమ్మెల్యే ఉగ్ర





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెద రాజు పాలెం పంచాయతీ ఎగువ పల్లె గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీసీతారామ దేవస్థానం భూమిపూజలో గురువారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, పలువురు మండల తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను టీడీపీ నాయకులను గ్రామానికి చెందిన మండల టిడిపి నాయకుడు ఏ.రామకృష్ణంరాజు ఆధ్వర్యంలో స్థానిక టీడీపీ కూటమి నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, పునుగుపాటి రవికుమార్, బోయళ్ల నారాయణరెడ్డి, బి.వెంకటాద్రి, బి.తిరుప తిరెడ్డి, డి.మాలకొండయ్య, సుబ్బారాయుడు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామ సభల్లో చర్చ జరగాలి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: గ్రామసభలు జయప్రదంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మురళి తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై డివిజన్, మండల స్థాయి అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న గ్రామ సభలు ఈనెల 23వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో జరపాలని కలెక్టర్ ఆదేశించారు. ఆ గ్రామసభలలో ప్రజాస్వామ్య బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ జరగాలన్నారు. ముఖ్యంగా విద్యుత్, తాగునీరు, మౌలిక సదుపాయాలు, నీటి వనరులు, సిసి రోడ్లు, సామాజిక అవసరాలపై చర్చ నిర్వహించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు గ్రామసభలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. భూములకు కాలానుగుణంగా విలువ పెరుగుతుందని, ప్రధాన గుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ చెప్పారు. సెప్టెంబర్ 15వ తేదీ లోగా భూమి ధరల పెంపుపై ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ప్రస్తుత ఉన్న ధరలు, ఆయా ప్రాంతాలు వాణిజ్య సమదాయం, జాతీయ రహదారుల వృద్ధి పరిశ్రమల స్థాపనతో మార్కెట్ ధరలు పెరుగుతాయని విషయాలను పరిగణాలలోకి తీసుకోవాలన్నారు. దేవాదాయ భూములను 1948 చట్టం ఆధారంగా యాజమాన్య హక్కులు కల్పనపై దస్త్రాల పరిశీలన చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# 300 మెగావాట్ సౌర విద్యుత్ లక్ష్యం: సీజీఎం





ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలో 300 మెగా పట్ల సౌర విద్యుత్ తయారీ లక్ష్యంగా సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏపీ సిపిడిసిఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ దేవరకొండ సుబ్బారావు అన్నారు. ముండ్లమూరు మండలం శంకరాపురం గ్రామంలోని విద్యుత్ ఉప కేంద్రాన్ని గురువారం సందర్శించారు. సబ్‌స్టేషన్ పరిధిలో అగ్రికల్చర్‌కు ఎంత వినియోగం జరుగుతుందని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సౌర విద్యుత్ తయారు చేసుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టిందని అందులో భాగంగా రాష్ట్రంలో ప్రకాశం జిల్లా అని ఎంపిక చేయడం జరిగిందని అందులో బుల మూరు మండలం శంకరాపురం పరిధిలో సబ్‌స్టేషన్ ఎంచుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో 286 ఉప విద్యుత్ కేంద్రాలలో పరిధిలో 1500 ఎకరాలు సేకరించి సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసి 300 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు చర్యలు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. నాలుగు ఎకరాలకు ఒక విద్యుత్ మెగా అవార్డు తయారు చేయడం జరుగుతుందని అన్నారు. రైతుల నుంచి సబ్ స్టేషన్ పరిధిలో 20 ఎకరాలు సేకరి ంచి సోలార్ పలకలు ఏర్పాటు చేయడం జరుగుతుం దన్నారు. ఎకరానికి 30000 చొప్పున కౌలు ఇవ్వడం జరుగుతుందని ఇందుకు సంబంధించి పత్రాలు కూడా అందజేస్తామని తెలిపారు రెండు సంవత్సరాల తర్వాత కవులు పెంచి జరుగుతుందని తెలిపారు. పొలాన్ని ఇచ్చేందుకు ముందుకు వచ్చిన రైతులతో మాట్లాడి పొలాలను పరిశీలించడం జరిగింది జిల్లా నోడల్ అధికా రిగా కృష్ణ కాంత్ ను నియమించడం జరిగిందని రైతులు ఎవరైనా పొలం ఇచ్చేందుకు సిద్ధంగా ఉంటే 94906 1833 944 0811748లను సంప్రదించాలని కోరారు. కార్యక్ర మంలో కార్యక్రమంలో ఎస్ఈ సత్యనారాయణ, డిఈఈ లు ఎస్కే కరీం శ్రీనివాసరావు, తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు కూరపాటి శ్రీను, మాజీ మండల పార్టీ అధ్య క్షుడు సుంకర రాఘవరెడ్డి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ నిర్వహణకు రూ.10వేలు విరాళం



బల్లికురవ, మేజర్‌న్యూస్: పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న చంద్రబాబు,లోకేశ్‌ల స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు.గురువారం కొమ్మినేని వారిపాలెం గ్రామానికి చెందిన మల్లిపెద్ది హనుమంతరావు అన్న క్యాంటీన్ నిర్వహణకు రూ.10వేలు చెక్కును విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు అందించారు.జగన్ రెడ్డి అన్న క్యాంటీన్‌లను మూసేసి పేదల నోటి దగ్గర ముద్దను తీసేశాడని, తెదేపా ప్రభుత్వం వచ్చిన రెండు నెలల్లోనే అన్న క్యాంటీన్‌ను ప్రారంభించి చంద్రబాబు తన సహృదయత చాటుకున్నారన్నారు. మల్లి పెద్ది హనుమంతరావు చేసిన ఈ మంచి పని మరెందరికో స్ఫూర్తిని ఇస్తోందని, పేదల ఆకలి తీర్చే కార్యక్రమానికి 10వేల రూపాయలు విరాళం అందించి ఆ గొప్ప కార్యక్రమంలో భాగస్వామ్యం కావటం అభినందనీయమని మంత్రి పేర్కొన్నారు.

# ప్రార్థనా మందిర నిర్మాణానికి ప్రతిష్ట ప్రార్థనలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పెదగొల్లపాలెం పంచాయతీలోని మరకావారిపాలెంలో చర్చి నిర్మాణానికి ప్రతిష్ట ప్రార్థనలు గురువారం నిర్వహించారు. బాపట్ల శాసనసభ్యులు ప్రార్థన మందిరం నిర్మాణ ప్రార్థన లలో పాల్గొని శంకుస్థాపన చేశారు. కార్యక్ర మంలో టీడీపీ పార్టీ పార్లమెంటు ఉపాధ్యక్షులు నక్కల వెంకట స్వామి, పాస్టర్ జాన్, బాజి తదితరులు పాల్గొన్నారు.





## వివాహ వేడుకలకు హాజరైన మంత్రి గొట్టిపాటి

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి పట్టణ మరియు మండల పరిధిలో గురువారం జరిగిన పలు వివాహ వేడుకల కార్యక్రమాలకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు.అద్దంకి పట్టణ తెదేపా నేత గార్లపాటి శ్రీనివాసరావు రాధా రాణి దంపతుల కుమారుని వివాహం సందర్భంగా హాజరై వరుడు సునోద్ కుమార్‌ను ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అద్దంకి పట్టణంలోని కాకాని పాలెం నాకు చెందిన చెన్నుపాటి వీరాంజనేయులు రత్నకుమారి దంపతుల కుమార్తె వివాహం పురస్కరించుకుని హాజరై వధువు అలేఖ్య'ను అద్దంకి మండలం చిన కొత్తపల్లి గ్రామంలో మన్నం సాంబయ్య శ్రీదేవి దంపతుల కుమార్తె వివాహం సందర్భంగా హాజరై వధువు వెంకటలక్ష్మి'ని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.




## శుభకార్యాలలో గొట్టిపాటి లక్ష్మి దంపతులు

దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని పలు శుభకార్యాలలో దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొన్నారు. దర్శి టౌన్‌లో టిడిపి నాయకులు వల్లెపు నారాయణ తమ్ముడి కూతురి ఓణిల వేడుకలో పాల్గొన్నారు. దర్శి మండలం, రాజంపల్లిలోని రావి వారి కళ్యాణ వేడుకలు, తాళ్లూరు మండలం, చింతల పాలెంలో లెళ్ల వారి సత్యనారాయణ స్వామి వారి వ్రతం, బొద్దికూరపాడులోని పొలం రెడ్డి వారి కళ్యాణ మహోత్సవంలో, లక్కవరం గ్రామంలో కర్నా వెంకటేశ్వర్లు కుమార్తె వివాహ వేడుకలలో దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, దర్శి నియోజకవర్గ టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొన్నారు.

## ప్రకాశం అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్




కందుకూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న ఎస్‌కె మీరా షరీఫ్ డాక్టరేట్ సాధించారు. చెన్నై సెయింట్ పీటర్స్ ఇనిస్ట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ నుండి ఆయన పీ.హెచ్.డి. సాధించినట్లు కరస్పాండెంట్ కంచర్ల రామయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సెయింట్ పీటర్స్ త్వరలో జరుపనున్న డిగ్రీ ప్రధానోత్సవం లో( కాన్వోకేషన్) డాక్టరేట్ పట్టా అందజేస్తామని సంస్థ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ తిరునందన శిఖామణి మెయిల్ ద్వారా తెలిపారని షరీఫ్ పేర్కొన్నారు.సంస్థ ఉన్నతాధికారులు డాక్టర్ ఆర్ గుణ శేఖర్, డీన్ ఆర్ అండ్ డి డీన్,డాక్టర్ కె. బాలాజీ, పీ హెచ్ డీ గైడ్,డాక్టర్ ఆర్. రాణి హేమామాలిని, ఐక్యూఏసి డైరెక్టర్ అండ్ ఈఈఈ హెడ్ సహకారానికి షరీఫ్ కృతజ్ఞతలు తెలిపారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్.రవికుమార్, ఎలక్ట్రికల్ డిపార్ట్ మెంట్ సహచరులు వి.హరిబాబు, ఎస్.ఎన్.మీరావలి, ఆరిఫ్, ఏడుకొండలు, ఎస్.రూప లు డాక్టర్ షరీఫ్ ను అభినందించారు. అంతర్జాతీయ జర్నల్స్ లో మూడు పేపర్ల ప్రచురణ, రెండు సమావేశాల్లో ఆయన భాగస్వామ్యానికి పీ.హెచ్.డీ డిగ్రీ ఇచ్చారని టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ శ్రీనివాస్ వివరించారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి




కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆనందపురం గ్రామంలో నిర్వహించిన శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావ పాల్గొన్నారు. రొంపిచర్ల శోభనాచల లక్ష్మీ నరసింహాచార్యులు ఆధ్వర్యంలో మూడు రోజులుగా వివిధ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం చివరి రోజు ప్రతిష్ట కార్యక్రమం జరిపారు. గురువారం మధ్యాహ్నం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దామచర్ల చంద్రమౌళి, వారి కుమారులు సుమన్, సతీష్ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాదిగా జనం తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, ఇతర నాయకులు పాల్గొన్నారు. గ్రామస్తుల సహకారంతో కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది.

## నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు, మేజర్‌న్యూస్: వలేటివారిపాలెం మండలం అంకభూపాలపురం గ్రామానికి చెందిన పెగడ రమణయ్య, నరసింహారావులకు చెందిన గేదెలు, పొలాల్లో మేతకు వెళ్లి విద్యుత్ తీగలు తగిలి మృత్యువాత పడ్డాయి. నష్ట పరిహారం క్రింద రైతులిద్దరికీ విద్యుత్ శాఖ తరపున 1.55 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు చేతుల మీదుగా రైతులకు నష్టపరిహారం చెక్కులను అధికారులు అందజేశారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అత్తంటి వీరయ్య, డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయబాబు, అసిస్టెంట్ ఇంజనీర్ టి.మధుబాబులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతోనే ప్రజా సంక్షేమం అభివృద్ధి

### పనులు చేయని కాంట్రాక్టర్లకి ఎట్టి పరిస్థితుల్లో బిల్లులు చెల్లించవద్దు

### దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మి




తాళ్లూరు, మేజర్‌న్యూస్: ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు అందరూ జవాబుదారులుగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి అని అన్నారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతుంది అందుకు మీ అందరి సహకారం అవసరం అని డాక్టర్ లక్ష్మి అధికారులకు ప్రజాప్రతినిధులకు దిశా నిర్దేశం చేశారు. తాళ్లూరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం అధికారులతో, ప్రజాప్రతినిధులతో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, అదేవిధంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణానికి అహర్నిశలు శ్రమిస్తున్నారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళ వలె ముందుకు తీసుకు వెళుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో తీసుకున్న ప్రజా వ్యతిరేక విధానాలను పక్కనపెట్టి ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటు పడుతున్నారు. ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పూర్తి తో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నారు. ముఖ్యంగా రోడ్ల అభివృద్ధికి గ్రామీణ రోడ్ల అభివృద్ధి శాఖ మాత్యులు ప్రజల నాడి తెలిసిన ప్రజానాయకుడు పవన్ కళ్యాణ్ గ్రామీణ రోడ్ల అభివృద్ధికి త్వరలో కేంద్ర నిధులను రప్పిస్తున్నారు. కేంద్రం కూడా ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తుంది. అందుకే మన వంతుగా దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునేందుకు ముఖ్యంగా గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన రోడ్లు, డ్రైన్ల నిర్మాణం తాగునీరు, సాగునీటి ని కల్పించుకునేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో ప్రజా పాలనకు చేదోడు వాదోడుగా ఉండాలి అని కోరుకుంటున్నాను. పనులు చేయకుండా గత ప్రభుత్వంలో కేవలం కాగితాలలో చేస్తున్న బిల్లుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. తాళ్లూరు మండలంలో సాగు, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే మొగలిగుండం రిజర్వాయర్ పనులు పురోగతిపై ఆమె అధికారులతో చర్చించారు. అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న పనులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పనులు చేయని కాంట్రాక్టర్లకు నాయకులకు ఎట్టి పరిస్థితుల్లో బిల్లులు చేయవద్దని ప్రతి రూపాయి ప్రజల సొమ్ముగా భావించి పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులను కోరారు. పారదర్శకత పాలనే ధ్యేయంగా అభివృద్ధి కోసం అందరూ సహకరించాలని అభ్యర్థించారు. ప్రజా పాలనకు స్థానిక సంస్థల బలోపేతం ముఖ్యమని అందుకు ప్రజాప్రతినిధులు అందరూ కట్టుబడి పని చేయాలని డాక్టర్ లక్ష్మి హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి నగర పంచాయతీ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు శాగం కొండారెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు షేక్ కాలేషావలి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, మేడగం వెంకటేశ్వర రెడ్డి, పిన్నికి రమేష్ బాబు, రాచకొండ వెంకటరావు, కైపు రామ కోటి రెడ్డి, మండలంలోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## పొదిలి సిఐగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లు



పొదిలి,మేజర్‌న్యూస్: పొదిలి నూతన సిఐగా టి వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ సిఐగా పనిచేసిన డి మల్లికార్జునరావు విఆర్‌కు బదిలీ అయ్యారు.తెనాలి రూరల్ సిఐగా పనిచేసిన టి వెంకటేశ్వర్లు పొదిలి సిఐగా నూతన బాధ్యతలు చేపట్టారు. సిఐగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లును సర్కిల్ కార్యాలయ సిబ్బంది,పోలీస్‌స్టేషన్ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సంధర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. మారకద్రవ్యాలు, పేకాట, కోడిపందేలు, ఈవిటీజింగ్,డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక దృష్టి సారించి అణచివేస్తానన్నారు. పట్టణంలో నెలకొన్న ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి సారించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తానన్నారు. శాంతి భద్రతల పర్యవేక్షణలో సర్కిల్ పరిధిలోని ప్రజలు తనకు సహకరించాలని కోరారు.



## నూతన సిఐ వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు

పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన టి వెంకటేశ్వర్లును గురువారం సర్కిల్ కార్యాలయంలో టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సంధర్భంగా సిఐ వెంకటేశ్వర్లుకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.సిఐ వెంకటేశ్వర్లును కలిసిన వారిలో రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి ఆవులూరి యలమంద,మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్, జిల్లా ప్రధాన కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,టిఎన్‌ఎస్‌ఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్‌బాష,మాజీ సర్పంచ్‌లు ఉలవా గోపి,మల్లవరం వెంకట్రావ్,మాజీ వార్డు సభ్యులు రోళ్ళ శ్రీను,టిడిపి నాయకులు చెన్నారెడ్డి,రమేష్ తదితరులు ఉన్నారు.




## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**- సిఐ. కే వెంకటేశ్వరరావు**

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో ఉన్న ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సహకరించాలని కందుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ . కే వెంకటేశ్వర రావు సూచించారు. గురువారం పట్టణంలో నెలకొన్ని ట్రాఫిక్ సమస్యపై ఆయన దృష్టిసారించి పామూరు రోడ్డులో సిబ్బందితో పర్యటించి షాపుల ముందు పార్క్ చేసిన వాహనాలను చలానాల విధిస్తూ వారికి తగు సూచనలు చేశారు. ప్రజలకు ట్రాఫిక్ పరంగా ఎలాంటి ఇబ్బదులు కలగకుండా రోడ్ల పై ఉండే తోపుడు బండ్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇష్టం వచ్చినట్లుగా రహదారికి అడ్డుగా వాహనాలు, ఆటోలు నిలపడం వల్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుతోందన్నారు. వాహనాలను పార్కింగ్ స్థలంలోనే నిలుపుదల చేయాలని ఆయన సూచించారు. వన్ వే ట్రాఫిక్ లైన్ నియంత్రించేందుకు బోర్డు ఏర్పాటు చేశారు ట్రాఫిక్ సమస్యతలెత్తకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పేర్కొన్నారు.

# ఉపాధిహామీ పథకం పనుల ప్రణాళికపై గ్రామసభలు

బల్లికురవ, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం పనులకు సంబంధించి ప్రణాళికపై జిల్లాకలెక్టర్ అదేశాల మేరకు ఈనెల 23వ తేదీ శుక్రవారం మండలంలోని 21 గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ కెఎన్ఎస్ రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఒక ప్రకటనలో ఎంపిడిఒ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ మంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాలలో ప్రజలకు గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలికవసతులు ఉపాధిహామీ పథకం కింద చేపట్టవలసిన పనులను ప్రజలద్వారా తెలుసుకునేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు, మండలంలోని ఆయా గ్రామాల పరిధిలో ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొని గ్రామసభలను విజయవంతం చేయాలని తెలిపారు. మండలంలో రాజుపాలెం, కొత్తూరు, బల్లికురవ, కొప్పెరపాడు, ముక్తేశ్వరం, గుంటుపల్లి పంచాయతీలలో ఉదయం 10గంటలకు, నక్కబొక్కలపాడు, ఉప్పమాగులూరు, గ్రామపంచాయతీలలో ఉదయం 11గంటలకు, చెన్నుపల్లి గ్రామంలో ఉదయం 11.30కు, వేమవరం, కూకట్లపల్లి, వైదన, కొమ్మినేనివారిపాలెం, అంబడపూడి, పంచాయతీలలో మధ్యాహ్నం 12గంటలకు, గుంటుపల్లి, మల్లాయపాలెం, కొప్పెరపాలెం, వెలమవారిపాలెం, యస్.యల్.గుడిపాడు, వల్లాపల్లి, కొణిదెన పంచాయతీలలో ఆయా శాఖల అధికారులతో నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ కెఎన్ఎస్ రాంబాబు తెలిపారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో తోట దగ్ధం





కందుకూరు, మేజర్‌న్యూస్: మండలంలని మోపాడు గ్రామంలో తోకల కోటేశ్వరరావు సర్వే తోట ఎలక్ట్రికల్ షార్ట్ వలన మంటలు చెలరేగి తగలబడింది.దీనివలన సుమారు రెండు లక్షల రూపాయలు ఆస్తి నష్టం జరిగినది. ఇప్పుడే కాదు ఇంతకుముందు చాలామంది రైతులుకు లక్షలలో పంట నష్టం జరిగినది గత ఐదారు సంవత్సరాలుగా ఈ విధంగా విద్యుత్‌ఘాతాలు జరుగుతున్నా విద్యుత్ లైన్లను మెయింటినెన్స్ సరిగా లేకపోవవడం వలనే జరుగుతున్నాయని రైతులు అంటున్నారు.

జరుగుతున్న నష్టం గురించి రైతులు ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్న సరైన క్రమంలో సమస్యను పరిష్కారం చేసి ఉంటే నష్టం జరిగేది కాదని రైతులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఉపాధి హామి పనులు సందర్శన



టంగుటూరు, మేజర్‌న్యూస్: విఆర్ కృష్ణ తేజ మైలవరపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్, డైరెక్టర్ టంగుటూరు మండలంలోని సూరంరెడ్డి పాలెంలోని ఉపాధి హామీ నందలి ఫీల్డ్ ఛానల్ పనిని సందర్శించి కూలీలతో మాట్లాడటం జరిగింది. రోజు కూలీ రూ.300లు రాయవలసియుండగా రూ.231లు మాత్రమే కూలీ పొందుతున్నారు. సిబ్బంది తెలిపిన కొలతలు చేసి రూ.280లు కనీసం పొందేలా పనులు చేయాలని సూచించారు. అలాగే కూలీలు కూడా 90 రోజులు పైబడి చేశాము. 100 రోజులు పైన పని దినాలు కల్పించాలని కోరారు. అలాగే పిఆర్, ఆర్‌డబ్ల్యుఎస్‌కి సంబంధించి గోకులం షెడ్స్‌కి సంబంధించిన అన్ని పనులు ఈనెల 23వ తేదీన జరిగే గ్రామ సభలో పెట్టి తీర్మానాలు పొంది ప్రపోజల్ ప్రిపేర్ చేయాలని ఆయా శాఖల ఎఇ, డిఇలకు సూచించారు. అలాగే జయవరం గ్రామంలో ప్లాంట్ ఆఫ్ మదర్ ప్రోగ్రాం క్రింద రైతు పొలంలో మొక్కలు నాటించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ మాధురి, డిప్యూటీ సీఈఓ చిరు తోటి హనుమంతరావు, జిల్లా పంచాయతీ అధికారి ఉషారాణి, ఎంపీడీఓ రత్నజ్యోతి, ఏపీడి వెంకటస్వామి, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, జయవరం, సూరారెడ్డిపాలెం సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది, కూలీలు, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు హెచ్‌ఐవిపై అవగాహన




చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశముల మేరకు కంభంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మీకు తెలుసా...? ఐఇసి ప్రోగ్రాం గురించి వివరించటం జరరిగింది. హెచ్.ఐ.వి/ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన ఎయిడ్స్ పై అవగాహనా కలిపించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఎయిడ్స్ నివారణ, నియంత్రణ, ఎస్ఎన్ఐఆర్‌డి - మైగ్రేంట్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో లిమీకు తెలుసా...? ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎయిడ్స్ ఎలా వస్తుంది, ఎయిడ్స్ రాకుండా ఉండాలి అంటే తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని వివరించారు. హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో అందరూ కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఎఆర్‌టి మందులు, ఎపిఎస్ఎసిఎస్, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి. ఈ కార్యక్రమంలో సినార్డ్ ప్రాజెక్టు మేనేజర్ సునీల్ బాబు మాట్లాడుతూ ప్రతిఒక్కరు హెచ్.ఐ.వి/ఎయిడ్స్ గురించి అవగాహనా కలిగి ఉండాలి అలాగే ఆడపిల్లలు అందరు సమాజంలో జాగ్రత్త ఉండాలి అని, గుడ్ టచ్, బాడ్ టచ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ఓఆర్‌డబ్ల్యు శేఖర్ పాల్గొన్నారు.



## మండలంలో గ్రామ సభలు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: కలెక్టర్ ఆదేశాల మేరకు దోర్నాల మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నాసర్ రెడ్డి తెలిపారు. గురువారం అందుకు సంబందించి విధి విధానాలపై మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. జరిగే గ్రామ సభల్లో ఆయా పంచాయతీలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఉపాధిహామీ కూలీలు హాజరుకావాలని కోరారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులను గ్రామ ప్రజల ద్వారా తెలుసుకోవడం కోసమే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నాసర్ రెడ్డి తెలిపారు.



## విద్యార్థులకు కంటి పరీక్షలు

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని గవర్నమెంట్ హైస్కూల్ నందు విద్యార్థులకు కంటి పరీక్షలు చేయడం జరిగింది. దోర్నాల గవర్నమెంట్ హాస్పటల్ ఆప్తమల్లిక్ అసిస్టెంట్ ఎస్.కవిత పాల్గొని కంటి పరీక్షలు చేశారు. మొత్తం 800 మందికి కంటి పరీక్షలు చేయగా 88 మందికి కంటి అద్దములు అవసరమైనవి. ఈ 88మందికి త్వరలో కంటి అద్దాలు అందజేస్తాముఅని అన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఎస్.వి.నారాయణ రెడ్డి, ఆరోగ్యమిత్ర మందగిరి చంద్రశేఖర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో అన్నా రాంబాబు

మార్కాపురం, మేజర్ న్యూస్ : పట్టణంలోని స్థానిక టౌన్ సౌజన్య ఫంక్షన్ హాల్ నందు బత్తుల పుల్లారెడ్డి, భూదేవి కుమారుడు వివాహానికి హాజరుఅయి నూతన వధూవరులు అయిన రాజశేఖరరెడ్డి, నాగ సౌమ్యలను ఆశీర్వదించిన మార్కాపురం వైసీపీ సమనవ్యకర్త అన్నా వెంకట రాంబాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ సభలను విజయవంతం చేయండి : ఎంపీడీవో

కొమరోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉపాధి హామీ గ్రామ సభలను ప్రతి గ్రామపంచాయతీలో ఈనెల 23న నిర్వహించాల్సిందిగా ఆదేశాలు జారీ చేసినందున, సిబ్బంది అందరూ కూడా స్థానిక ప్రజా ప్రతినిధులను కలుపుకొని గ్రామసభలను విజయవంతం చేయాలని ఎంపీడీవో డి.నరసయ్య గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సిబ్బంది సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక ఏపీవో మహాలక్ష్మి అధ్యక్షత వహించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం గ్రామ సభలను ప్రతిష్టాత్మకంగా జరపాలని ఆదేశించినందున ఏర్పాట్లలో ఏమాత్రం అలసత్వం వహించకుండా, గ్రామ సభలను విజయవంతం చేయడమే కాకుండా, సభలలో ప్రభుత్వం ఏదైతే నిర్దేశించిందో ఆ నాలుగు అంశాలను విశదీకరించి గ్రామ సభ దృష్టికి తీసుకువచ్చి తీర్మానించాల్సి ఉంటుందని తెలియజేశారు. ముందుగా ఉపాధి హామీ చట్టం గురించి తెలియజేయడం, తర్వాత ఉపాధి హామీ ద్వారా జరిగిన పనులను వివరించడం, కొత్తగా జరగాల్సిన పనులను గుర్తించడం, అలాగే ఉపాధి హామీ లైన్ డిపార్ట్మెంట్ ద్వారా జరిగిన పనులను సభ దృష్టికి తీసుకురావడం, అనంతరం సోషల్ ఆడిట్ కి సంబంధించిన వివరాలను కూడా సభ ముందు ఉంచి అన్ని అంశాలు సభలో అవగాహన కలిగేలా గ్రామ సభ నిర్వహించాలని తెలియజేశారు. అలాగే గ్రామసభలో వచ్చిన ప్రజాప్రతినిధులైన, ప్రజలైన గ్రామసభ దృష్టికి ఏదైనా పనులు గుర్తించాలని, లేదా ఏదైనా సమస్యల గురించైనా, ఏదైనా సంక్షేమం గురించేనా అడగటం కానీ, అర్జీల రూపంలో కానీ ఇచ్చినట్లయితే, వాటిని స్వీకరించి



నమోదు చేసుకొని ఉంచాలని తెలియజేశారు. అంతేకాకుండా స్థానిక ప్రజా ప్రతినిధులకు ముందుగానే సమాచారము ఇవ్వడం, గ్రామాల్లో టాంటామ్ నిర్వహించటం, గ్రామ సభలో సంబంధిత లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తప్పక పాల్గొనేలా తీసుకురావటం, గ్రామ సభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చక్కబెట్టుకొని మండలంలో 14 పంచాయతీలలో గ్రామసభలు విజయవంతంగా జరిగే దిశగా సిబ్బంది అందరూ కృషి చేయాలని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో ఏవో శ్రీనివాస్ కుమార్, ఈఓఆర్డి ఆదాం షఫీ, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## మర్రిపూడి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన రమేష్‌బాబు



మర్రిపూడి,మేజర్‌న్యూస్: మర్రిపూడి నూతన ఎస్ఐగా రమేష్‌బాబు గురువారం బాధ్యతలు చేపట్టారు.ఇప్పటి వరకు ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన శివబసవరాజు త్రిపురాంతకం కు బదిలీ అయ్యారు.ఆయన స్థానంలో పిసిపల్లి స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న రమేష్‌బాబు ఇక్కడ ఎస్ఐ బాధ్యతలు స్వీకరించారు.నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన రమేష్‌బాబుకు పోలీస్ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. మారకద్రవ్యాలు, పేకాట, కోడిపందేలు, ఈవిటీజింగ్,డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక దృష్టి సారించి అణచివేస్తానన్నారు.పట్టణంలో నెలకొన్న ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి సారించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తానన్నారు. శాంతిభద్రతల పర్యవేక్షణలో మండల ప్రజలు తనకు సహకరించాలని కోరారు.



## ఎస్ఐ వేమనను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు

పొదిలి,మేజర్‌న్యూస్: పొదిలి ఎస్ఐగా నూతన బాధ్యతలు చేపట్టిన వి వేమనను గురువారం టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్ఐ వేమనకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.ఎస్ఐ వేమనను కలిసిన వారిలో జిల్లా మైనార్టీసెల్ అధ్యక్షులు షేక్ రసూల్,టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి,మాజీ శివాలయం ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు,జిల్లా మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ యాసిన్,మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను,మాజీ వార్డు సభ్యులు మీగడ ఈశ్వరరెడ్డి, టిడిపి నాయకులు తానికొండ వెంకట్రావ్,కల్లూరి సోమయ్య,రామాపురం కొండలు తదితరులు ఉన్నారు.



## ఎరువుల వినియోగంపై రైతులకు శిక్షణ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ప్రకృతి వ్యవసాయం, భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగంపై రైతులకు శిక్షణా కార్యక్రమం చీమకుర్తి మండలంలోని బూసరపల్లి, మువ్వావారిపాలెం గ్రామాల నందు జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారు రైతులకు గురువారం శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం ఆత్మ 2024-25 ఫార్మర్ ఓరియంటెడ్ యాక్టివిటీ కింద ప్రకృతి వ్యవసాయం, భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగం గురించిన అంశాలపై నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారిణి వి.శేషమ్మ పలు సలహాలు, సూచనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి ఎ.శైలజారాణి, మండల వ్యవసాయ అధికారి డి.వి.భాస్కర్, ఎఇఓ పి.వెంకటేశ్వర్లు, వి.ఎ.ఏలు కుమార్, శ్రీలేఖ, మువ్వావారిపాలెం సర్పంచ్ బి.రవిబాబు, రైతులు పాల్గొన్నారు.

## ఇసుక కొరతతో ఇంటి దారి పడుతున్న కూలీలు



కంభం, మేజర్‌న్యూస్: అయ్యా మా ఆకలిని తీర్చండి అని మొరపెట్టు కుంటున్న భవన నిర్మాణ కార్మికులు. గత ప్రభుత్వంలో పెరిగిన దారులతో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్న దినసరి కార్మికులు ఇప్పుడు ఇసుక కొరతతో తినడానికి తిండి లేక ఇబ్బందులలో ఎదుర్కొంటూ ఎవరు వారిని ఆదుకుం టారా అని ఎదురుచూపులు చూస్తు ఉన్నారు. కంభం పట్టణంలో తీవ్రంగా ఇసుక కొరత ఏర్పడి దినసరి కులీలకు ఉపాధి లేక ఇంటి దారి పడుతున్నారు. గతంలో ట్రక్కు రూ.6 వేలు ఉండగా అది ఇప్పుడు రూ.8 వేలకు చేరింది అయిన ఇసుక కొరత వేధిస్తుంది. ఉచిత ఇసుక అని ప్రభుత్వం ప్రకటిస్తున్న ఆచరణలో అమలులోకి రాలేదు. సముద్రతీర ప్రాంతాలనుంచి గ్రామీణ,పట్టణ ప్రాంతాలకు లారీలు, ట్రక్కుల ద్వారా కొని మధ్యవర్తులు, దళారిల ద్వారా అమ్మకాలు కొన సాగిస్తుంటారు. ప్రభుత్వం ఉచిత ఇసుక అని ఘంటపదంగా చెపుతున్న మధ్యవర్తులు, దళారుల వల్ల కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇసుక కొరతను నివారించి ప్రభుత్వం చెపుతున్న ఉచిత ఇసుక పాలసిని అమలు చేసి సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కొరుతున్నారు.

## హెచ్.ఐ.వి, సుఖ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: హెచ్ఐవి సుఖ వ్యాధులు వాటి రుగ్మతల వలన వచ్చే నష్టాలను తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గురువారం అవగాహన సదస్సు జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు ఈ అవగాహన సదస్సును నిర్వహించినట్లు ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన ప్రాజెక్టు మేనేజర్ కటికల విజయ కుమారి తెలిపారు. హెచ్ఐవి మీకు తెలుసా ? హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో మార్కాపురం పట్టణ ప్రభుత్వ వైద్యశాల వైద్యులు, సిబ్బంది, ఐ.సి.టి.సి కౌన్సిలర్ రాజు ఎస్.టి.డి కౌన్సిలర్ వెంకటేష్ ఏఆర్టి కౌన్సిలర్ పోతురాజులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి హ్యాండ్స్ప్ కంపాషన్ సిబ్బంది ఎస్.కె షబానా, ఎస్.కె ముబీనా, ఏఎన్ఎం కె.విజయ కుమారి, బి.శ్రావణి, పూర్ణకంటి తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోగా నరసయ్య బాధ్యతలు



కొమరోలు, మేజర్‌న్యూస్: కొమరోలు ఎంపీడీవోగా డి.నరసయ్య గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ఎన్నికలకు ముందు జరిగిన బదిలీలలో వినుకొండకు బదిలీపై వెళ్లి తిరిగి యధావిధిగా గతంలో పనిచేసిన మండలాలకే పై అధికారులు కేటాయించడంతో బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రతి పనిని ప్రజల వద్దకు చేర్చడం, అదేవిధంగా ప్రభుత్వం తరఫున చేయాల్సిన పనులన్నీ విధిగా బాధ్యతగా వ్యవహరించి మండల ప్రగతిని ముందుంచే దిశగా అందరూ కలిసి సమన్వయంతో పని చేద్దామని పిలుపునిచ్చారు. అలాగే విధి నిర్వహణలో బాధ్యత రాహిత్యంగా వ్యవహరించకుండా, ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అసంబద్ధ పని సర్దుబాటు బదిలీలను రద్దు చేయాలి

### సీనియర్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: మండల పరిధిలో జరిగిన పని సర్దుబాటులో అనేక అవకతవకలు జరిగాయని కావున కనిగిరి మండల పని సర్దుబాటును రద్దుచేసి తిరిగి నిర్వహించి, సీనియర్ టీచర్లకు న్యాయం చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ రాష్ట్ర కౌన్సిలర్ పి.రాజ్ కుమార్, కనిగిరి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ.హజరత్ రెడ్డి, దండే శ్రీనివాసులు డిమాండ్ చేశారు. కనిగిరి మండలంలో బుధవారం జరిగిన పని సర్దుబాటు ప్రక్రియ నిబంధనలకు విరుద్ధంగా, పక్షపాత ధోరణితో జరిగినట్టు వారు ఆరోపించారు. సర్దుబాటు వివరాలను వారు తెలియజేస్తూ మండల పరిధిలోని స్కూల్ అసిస్టెంట్ బయాలజీ సర్దుబాటులో ఉన్న ఒక ఉపాధ్యాయునికి తాను కోరుకున్న చింతలపాలెం స్థానాన్ని కేటాయించారని, అదేవిధంగా స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ విభాగంలో ఉన్న ముగ్గురు ఉపాధ్యాయులకు వారు కోరుకున్న స్థానాలు కేటాయించారని, కానీ స్కూల్ అసిస్టెంట్ సోషల్ విభాగంలో పై విధముగా నిర్వహించకుండా సోషల్ అర్హత గలవారు మొత్తంగా ఆరుగురు ఉన్నప్పటికీ అవసరమైన స్థానాలు నాలుగు మాత్రమే అయినప్పటికీ సీనియర్ ఉపాధ్యాయుడైన జె మధుసూదన్ రావు (స్కూల్ అసిస్టెంట్ సోషల్) అంగీకారం లేకుండానే దూర ప్రాంతమైన గురువాజిపేటకు కేటాయించి, వారి కంటే జూనియర్ ఉపాధ్యాయులకు వారి ఇష్టం మేరకు వారు కోరుకున్న పాఠశాలలు కేటాయించారని వారు ఆరోపించారు. సీనియర్ ఉపాధ్యాయులైన జె మధుసూదన్ రావుకు న్యాయం చేయాలని, కనిగిరి మండల సర్దుబాటు ప్రక్రియను రద్దు చేసి మరలా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలియజేశారు.



## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

కనిగిరి, మేజర్‌న్యూస్: పద్మ విభూషణ్,మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు గురువారం కనిగిరి చిరంజీవి యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గార్లపేట రోడ్డులోని వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షులు షేక్ బాషా మాట్లాడుతూ ప్రతి ఏటా మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజున అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. చిరంజీవి ఆశయాలకు అనుగుణంగా మెగా అభిమానులు ముందుకు పోతున్నట్టు ఆయన తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా మెగా అభిమానులు పుట్టినరోజు వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు రమేష్, అంజి నాయుడు, ఖాజా, శశి, సున్న శ్రీను, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

**ఉచిత రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సినీ హీరో, పద్మ విభూషన్ డా. మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను ఒంగోలులో ఘనంగా నిర్వహిం చారు. ఒంగోలులో కొత్త కూరగాయల మార్కెట్ ఎదురుగా ఉన్న రెడ్ క్రాస్ భవన్‌లో ప్రకాశం జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిబిరాన్ని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం బర్తడే కేక్‌ను కట్ చేసి చిరంజీవికి జన్మదిన శుభా కాంక్షలు తెలియజేశారు.

ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. చిరంజీవి పుట్టినరోజు నాడు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అభినందనీ యమన్నారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, మాజీ మున్సిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, అయినా బత్తిన ఘనశ్యామ్, తాతా ప్రసాద్, కార్పొరేటర్ రమేష్, ఉమ్మడి ప్రకాశం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు ఆడుసు మల్లి వెంకట్రావు, జనసేన జిల్లా ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ జడ బాల నాగేంద్రం, కరిముల్లా, తదితర నాయకులు చిరంజీవి అభిమానులు, జనసేన నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నవోదయ స్కూల్‌కు పైప్ లైన్

**రూ.79లక్షల వ్యయంతో ఎస్ఎస్ ట్యాంక్-1 నుండి పైప్ లైన్‌కు శ్రీకారం**

**శంఖుస్థాపనలో ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల**





ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని నవో దయ విద్యాలయంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అన్నారు. నగర ఎస్ఎస్ ట్యాంక్-1 నుండి జవహర్ నవోదయ విద్యాలయం వరకు చేపట్టిన పైప్ లైన్ శంఖుస్థాపన కార్యక్రమంలో ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌తో కలిసి మాగుంట పాల్గొన్నారు. పైప్‌లైన్‌కు శంఖుస్థాపన చేసిన అనంతరం మీడియాతో మాగుంట మాట్లాడుతూ నవోదయ విద్యాలయంలో ఏలాంటి సమస్యలు లేకుండా ప్రత్యేక దృష్టి సారి స్తామన్నారు.

గతంలో తమ దృష్టికి తీసుకొచ్చిన త్రాగు నీటి సమస్యకు పరిష్కరించే దిశగా కేంద్ర నిధులను రూ.79లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. దీంతో ట్యాంక్-1 నుండి నవోదయ స్కూల్‌కు పైప్ లైన్ వేసేందుకు శ్రీకారం చుట్టామన్నారు. ఇంకా స్కూల్లో సమస్యల పరిష్కారానికి మాగుంట కుటుంబం ఎప్పుడూ ముందుం టుందన్నారు. శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ రూ.79లక్షల వ్యయంతో నవోదయ స్కూల్‌కు పైప్ లైన్‌కు శంఖుస్థాపన చేసినట్లు తెలిపారు. 25 రోజుల్లో పనులు పూర్తి కానున్నట్లు పేర్కొన్నారు. స్కూల్లో విద్యార్థులకు ఎలాంటి మంచి నీటి సమస్య రాకుండా శాశ్వత పరిష్కారం చూపామని తెలి పారు.

ఈకార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, పార్టీ నాయకులు అయినాబత్తిన ఘన శ్యామ్, తాతా ప్రసాద్, ఆళ్ల శ్రీనివాస రెడ్డి, స్కూల్ విద్యార్థిని విద్యార్థులు, యాజమాన్యం, తదితర నాయకులు పాల్గొన్నారు.

## నేడు నియోజకవర్గంలో గొట్టిపాటి లక్ష్మి పర్యటన



దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శుక్రవారం పర్యటించను న్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గ్రామాలలో జరిగే మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామ సభలో పాల్గొనున్నారు. ముండ్లమూరు మండల ములోని పూరిమెట్ల పంచాయతీ కార్యాలయం వద్ద జరుగు గ్రామసభలో పాల్గొంటారు. తాళ్లూరు మండల కేంద్రంలోని తాళ్లూరు గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద జరుగు గ్రామసభ కార్యక్రమంలో పాల్గొంటారు. దర్శి మండల కేంద్రంలోని కొత్తపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద జరుగు గ్రామసభ కార్యక్రమంలో గొట్టిపాటి లక్ష్మి పాల్గొంటారు. ఈ గ్రామ సభలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు, మహిళలు, కార్యకర్తలు గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద జరుగు గ్రామసభ కార్యక్రమాలలో పాల్గొనవలసినదిగా ఆమె కోరారు.

## నేడు మండలానికి మంత్రి స్వామి, ఎమ్మెల్యే ఉగ్ర, కలెక్టర్ తమీమ్ అన్సారీయా రాక

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శుక్రవారం మధ్యాహ్నం 2గంటలకు సిఎస్ పురం పంచాయతీ పరిధిలో జరగనున్న గ్రామసభలో జిల్లాకు చెందిన సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారీయా పాల్గొననున్నారని మండల టిడిపి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బొమ్మన బోయిన వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో గ్రామస్వరాజ్య స్థాపనకు ఉపాధిహామీ పథకం పనుల ప్రణాళిక, మండల ప్రజాసమస్యలపై సమీక్ష నిర్వహిస్తారని పేర్కొన్నారు.

## 'డొక్కా సీతమ్మ' అన్నదానంలో మెగాస్టార్ జన్మదిన సంబరాలు

**- బర్తడే కేక్‌కట్ చేసి పేదలకు అన్నదానం -**



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలో జనసేనప్రచార కమిటీ కోఆర్డినేటర్ జడ బాల నాగేంద్ర ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ అన్నదాన కేంద్రంలో గురువారం మధ్యాహ్నం 36వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిరామంగా చేపడుతున్నారు. అభిమాన నాయకుడు మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్స వాన్ని పురస్కరించుకొని డొక్కా సీతమ్మ అన్నదాన కేంద్రంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ప్రముఖ అడ్వకేట్ ఆరిగ శ్రీనివాసరావు, తెలుగుదేశం నాయకురాలు చంగలశెట్టి మంగమ్మ, చంగలశెట్టి అశోక్, పువ్వాడ శ్యామ్ విచ్చేశారు. మెగాస్టార్ చిరంజీవి కుటుంబ సభ్యుల సేవాస్ఫూర్తితో, పవన్ కళ్యాణ్ సూచనలతో డొక్కా సీతమ్మ అన్నదాన కేంద్రంలో దాతల సహకారంతో నిర్విరామంగా అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు జడబాల నాగేంద్ర తెలియజేశారు. మెగాస్టార్ అభిమాని అయినటువంటి డాక్టర్ చెంచు రామిరెడ్డి, జస్వంత్ రెడ్డి ఆర్థిక సహకారంతో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని జడా బాల నాగేంద్ర తెలిపారు.

# గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి





**ప్రణాళికలు రూపొందించేలా గ్రామ సభలు నిర్వహించాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మండల అధికారులకు ఆదేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజల సమస్యలు పరిష్కరించడంతో పాటు గ్రామాల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించేలా గ్రామసభలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఈనెల 23వ తేదీన అన్ని గ్రామాల్లో ప్రత్యేకంగా గ్రామసభలను నిర్వహించనున్న నేపథ్యంలో గురువారం ప్రకాశం భవనం నుంచి మండల స్థాయి అధికారులతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉపాధి హామీ పనులు, త్రాగునీరు, ప్రతి ఇంటికి మరుగు దొడ్డి నిర్మాణంతోపాటు పాటు వాటిని కచ్చితంగా వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ప్రతి కుటుంబము ఎల్‌పిజీ గ్యాస్ వినియోగించుకునేలా చూడాలన్నారు. జిల్లాలో భూగర్భజల మట్టం గణనీయంగా పడి పోయిన 8 మండలాల పరిధిలోని 57 గ్రామా లలో నీటిమట్టం పెరిగేలా ప్రత్యేక చర్యలు చేప ట్టాల్సి ఉన్నదని, ఈదిశగా ప్రణాళికలు రూపొం దించాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఉషారాణి, డ్వామా పీ.డీ అర్జునరావు, జెడ్పి సిఈఓ మాధురి, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ. మర్దన్ అలీ, జిల్లా పశుసంవర్ధక అధికారి బేబీ రాణి, గిరిజన సంక్షేమ అధికారి జగన్నాథ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 24న ఏల్చూరులో గ్రామసభ

సంతమాగులూరు, మేజర్ న్యూస్: మండలంలోని ఏల్చూ రు గ్రామంలో ఈనెల 24వ తేదీన గ్రామ సచివాలయ కేంద్రంలో గ్రామసభ నిర్వహించ నున్నట్లు తాసిల్దార్ కే రవిబాబు తెలిపారు మండలంలోని గోపాపురం గ్రామానికి సంబం ధించి ప్రస్తుతం పొలంపై అనుభవ దానులుగా ఉన్న రైతులు తమకు సంబంధించిన పత్రాలను తీసుకుని ఏల్చూరి గ్రామ సచివాలయం వద్దకు రావలసిందిగా ఆయన తెలిపారు.



## ఎస్ఐ వేమనను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు

పొదిలి,మేజర్‌న్యూస్: పొదిలి ఎస్ఐగా నూతన బాధ్యతలు చేపట్టిన వి వేమనను గురువారం టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్ఐ వేమనకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.ఎస్ఐ వేమనను కలిసిన వారిలో టిడిపి రాష్ట్ర కార్యద ర్శి గునుపూడి భాస్కర్,మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలానీబాషా,టిడిపి నాయకులు సామి రాజ,సోమిశెట్టి చిరంజీవి,బగ్గు వెంకట్రామయ్య,భూమా శ్రీను,భూమా రాంబాబు,చీతిరాల నాగేశ్వరరావు, దివ్వెల మురళి,కారంశెట్టి కిషోర్, సుభానీ, షహీద్, కోటి,పాపిరెడ్డి, సూదనగుంట శ్రీను,రాజుపాలెం శ్రీను తదితరులు ఉన్నారు.

## నూతన ఎస్సైగా శివ బసవరాజ్ బాధ్యతలు



త్రిపురాంతకం, మేజర్ న్యూస్: మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్‌గా సిహెచ్ శివ బసవరాజ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. మర్రిపూడి మండలంలో ఎస్ఐగా పనిచేస్తున్న సిహెచ్ శివ బసవరాజును త్రిపురాం తకం నూతన ఎస్సైగా బదిలీ చేయడంతో గురువారం ఆయన బాధ్యత స్వీకరిం చారు. ఎన్నికల ముందు ఎస్సైగా ఉన్న సుదర్శన్‌ను ఎర్రగొండపాలెం బదిలీ చేశారు. ఆయన స్థానంలో పూస సాంబ శివయ్యను త్రిపురాంతకం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల తర్వాత జరిగిన బదిలీల్లో శివ బసవరాజును త్రిపురాంతకం వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రత విషయంలో తగు జాగ్రత్తలు తీసుకుంటామని గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావచ్చని చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడేవారి పట్ల కఠినంగా చర్యలు తీసుకుంటామని గ్రామాల్లోని ప్రజలందరూ పోలీసులకు సహకరించి ఒక న్యాయం పొందవలెనని ఎస్ఐ శివ బసవరాజ్ అన్నారు.

## నూతన ఎస్ఐగా సైదాబాబు బాధ్యతలు




మార్కాపురం, మేజర్ న్యూస్: సాధారణ బదిలీ లో భాగంగా మార్కాపురం పట్టణ ఎస్ఐగా ఎం.సైదా బాబు గురువారం బాధ్యతలు చేపట్టారు. ముందుగా పట్టణం లోని స్థానిక శ్రీ రాజలక్ష్మి సమేత శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన మార్కాపురం టౌన్ ఎస్సై. ఎం.సైదా బాబు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించే స్వామి వారి శేష వస్త్రాలు తీర్థ ప్రసాదాలను ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పన్న చార్యులు అందచేశారు.

# సహజత్వం.. ఆయన ఫోటోగ్రఫీ చిత్రం

- ఫోటో జర్నలిజంలో గోల్డ్‌మెడల్ అవార్డు పొందిన ప్రధానోపాధ్యాయులు సూర్యప్రకాష్‌రావు
- ఫోటోగ్రఫీలో జాతీయ స్థాయిలో అవార్డులు అందుకుంటున్న మొగిలిచర్ల జడ్పీస్కూల్ హెచ్‌ఎం

లింగసముద్రం, మేజర్‌న్యూస్: ఒక వైపు భవిష్యత్తు పౌరులను తీర్చిదిద్దాలి.. మరో వైపు ప్రకృతిలోని సహజ అందాలను ప్రవృత్తితో ప్రపంచానికి తెలియజేయాలి.. రెండు గురుతరభాధ్యతలే.. వృత్తిద్వారా సమాజ నిర్మాణంలో కీలకమైన ఉన్నత పౌరులను తయారు చేస్తూనే మరో వైపు సహజసౌదర్యాలను ప్రతిఒక్కరు కాపాడుకోవాలని సందేశాలు ఇస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో తన సృజనాత్మకమైన ఛాయాచిత్రాలను ఫోటోగ్రఫీ ద్వారా బంధించి అవార్డులు పొందుతూ అందరికి మార్గదర్శకులుగా నిలుస్తున్నారు చీరాల వాసి, లింగసముద్రం మండలం మొగిలిచర్ల జడ్పీఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రకాష్‌రావు....... లింగసముద్రం మండలంలోని మొగిలిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రదానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న కె. సూర్య ప్రకాష్ రావు ఫోటో గ్రఫీ లో తన సత్తా చాటుతున్నారు. గతంలో లింగసముద్రం మండల విధ్యా శాఖాదికారి గా ఈయన విధులు నిర్వహించారు. ఒక వైపు ప్రధానోపాధ్యాయులుగా అంకితభావంతో విధులు నిర్వహిస్తూ విరామసమయంలో ఫోటోగ్రఫీ తో ఎన్నో అవార్డులు,పురస్కారాలు అందుకుంటున్నారు. ఆగస్టు 19న నిర్వహించిన 185 వ ప్రపంచఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మద్రాసు ఫోటో గ్రఫీ సొసైటీనిర్వహించిన పోటీలలో ఫోటో జర్నలిజం విభాగం నుండి అత్యున్నత పురస్కారం గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఈ పోటీలో మొత్తం దేశవ్యాప్తంగా 218 మంది పాల్గొనగా వారిలో






ఆయనకు గోల్డ్ మెడల్ వచ్చింది. చీరాల ప్రాంతానికి చెందిన సూర్యప్రకాష్‌రావు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వారు నిర్వహించిన పోటీలో కూడా మోనో క్రోమ్ విభాగంలో బెస్ట్ ఇమేజ్ అవార్డు అందుకున్నారు. అదేవిధంగా చీరాల కెమెరా క్లబ్ వారు ఏర్పాటు చేసిన పోటీలలోను భారత దేశం మొత్తం మీద 130 మంది పాల్గొనగా వారిలో సూర్య ప్రకాష్ రావు సిల్వర్ మెడల్ గెలుచుకున్నారు.యూత్ ఫోటోగ్రఫీ సొసైటీ బెంగళూర్ వారు నిర్వహించిన పోటీలలో ఎఫ్ఐపి గోల్డ్ మెడల్‌తో పాటు మరిన్ని అవార్డులు వీరు సొంతం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ప్రోత్సహిస్తున్న జ్యూరి సభ్యులు,కుటుంబ సభ్యులు మరియు మిత్రులకు హృదయ పూర్వక ధ్యవాదములు తెలిపారు.




పాఠశాలలో తనతో పాటు పని చేస్తున్న తోటి ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్ కి అభినందనలు తెలిపారు.

## ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి



మార్కాపురం, మేజర్‌న్యూస్: కార్మిక హక్కుల కోసం నిరంతరం రాజీలేని పోరాటాలను కొనసాగిస్తూ ముందుకు వెళ్తున్న ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనం సెప్టెంబర్ 1, 2, 3 తేదీలలో విశాఖ నగరంలో జరుగనుందని, కావున ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. గురువారం ఉదయం స్థానిక పూల సుబ్బయ్య శాంతిభవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 42 కార్మిక చట్టాలకు తూట్లు పొడిచిందని, అలాగే నూతనంగా నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకురావడం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక పోరాటాలు, త్యాగాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసే అధికారం మోడీ ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. రైతు సంక్షేమమే తమ సంక్షేమమని పదేపదే ప్రకటించే బిజెపి ఆచరణలో మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొస్తుందని విమర్శించారు. విశాఖలో జరుగు ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనానికి దేశంలోని దాదాపు 29 రాష్ట్రాల నుండి ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ సమ్మేళనంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాల గురించి సమగ్రంగా చర్చించి భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించుకునేందుకు పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుట్టనున్నట్లు ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి అందే నాసరయ్య, జిల్లా ఎఐటియుసి కార్యదర్శి ఎస్‌కె కాశీంలు పాల్గొన్నారు.

## హాకీ జట్టుకి ఎంపికైన శ్రీ గాయత్రీ విద్యార్థిని



కందుకూరు, మేజర్ న్యూస్: శ్రీ గాయత్రీ విద్యా పరిషత్ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం బి ఏ ఎకనామిక్స్ విద్యార్థిని పడిదపు నందిని ఇటీవల కడప జిల్లా పులివెందులలో జరిగిన సౌత్ జోన్ హాకీ జూనియర్ పోటీలలో బంగారు పతకం సాధించింది. తన యొక్క ప్రతిభను గుర్తించి నేషనల్ స్పోర్ట్స్ హాకీ అధారిటీ సౌత్ ఇండియన్ జూనియర్ హాకీ జట్టుకి ఎంపిక చేసినారు. ఎంపిక అయిన పడిదపు నందిని సెప్టెంబర్ 1 వ తేదీ నుండి 8వ తేదీ వరకు జార?ండ్ రాష్ట్రంలో జరుగు హాకీ పోటీలకు సౌత్ ఇండియన్ జట్టు తరఫున పాల్గొనుచున్నది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ సిహెచ్. రామకృష్ణారావు , టి ఆర్ ఆర్ . జూనియర్ కళాశాల పి డి సుబ్బారావు , కళాశాల డైరెక్టర్ సిహెచ్ భరద్వాజ్ , కళాశాల ప్రిన్సిపల్ పి. గీతా శ్రీనివాసరావు మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు నందినీ ని అభినందిస్తూ భవిష్యత్తులో ఇండియన్ టీములో ఆడి దేశానికి, కళాశాలకి మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మరియు గవర్నమెంట్ ఉద్యోగం సాధించాలని ఆకాంక్షించినారు.



## బాంసెఫ్ రాష్ట్ర మహాసభల కరపత్రం ఆవిష్కరణ

కందుకూరు, మేజర్ న్యూస్: బాంసెఫ్ 18 వ రాష్ట్ర మహాసభలు ఆగష్టు 25వ తేదీ న నంద్యాల పట్టణం లో జరుగుతాయని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం వెంకట్రావు, జనరల్ సెక్రెటరీ డాక్టర్ నిరంజన్ తెలిపారు. ఈ మేరకు పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఈ మహాసభల్లో దేశ ఎన్నికల్లో ఈవీఎంల వినియోగం, ఓబీసీల కుల గణన చేయకుండా, వీరికీ రాజ్యాంగం ప్రకారం రావాల్సిన 52% రిజర్వేషన్ (ప్రాతినిధ్యం) ఓబీసీ లకు ఇవ్వకుండా, బ్రాహ్మణ ప్రభుత్వాలు ఓబీసీ ల కులగణన ను ఎన్నికల సమయం లో ఓబీసీ ల ఓట్లు పొందడానికి ఉపయోగపడే ఒక వస్తువు గానే ఎందుకు చూస్తు ఓబీసీ లను మోసం చేస్తున్నాయి అని ప్రశ్నించారు. నూతన విద్యా విధానం, లక్షల్లోకి ఆమాంతం పెరిగిన ఉన్నత విద్యా ఫీజులు నూతన విద్యా విధానం - 2019 పై చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఎస్సీ ఎస్టీ ఉప కులాల వర్గీకరణ, క్రిమిలేయర్ వర్తింపు - సుప్రీం కోర్టు తీర్పుఅనే అంశంపై చర్చ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చార్వాక, మాల్యాద్రి ధనుంజయ్, పూరిమిట్ల మాధవరావు,పురుషోత్తం, మోహన్ తదితరులు పాల్గొన్నారు.




## మర్రిపూడి ఎస్సై రమేష్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి ఎస్సీ సెల్ విభాగం నాయకులు

మర్రిపూడి, మేజర్ న్యూస్ : మర్రిపూడి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రమేష్ బాబును మండల ఎస్సీ సెల్ విభాగం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు శాలువా కప్పి శు భాకాంక్షలు తెలియజేశారు. ఎస్సై ని కలిసిన వారిలో జిల్లా మాదిగ జర్నలిస్ట్ ల ఫోరమ్ అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గురిజాల పోలయ్య, కరెంట్ డిపార్ట్మెంట్ సిబ్బంది గురిజాల జార్జి,ఎస్సీ విభాగం నాయకులు గురిజాల రాజు, కొండ్రు జాన్, నేలపాటి నరసయ్య, గురిజాల పెద్దయ్య, గురిజాల సామెలు తదితరులు ఉన్నారు.

## కన్నుల పండుగగా పెద అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పాతన ఒదయపాలెం గ్రామంలో కుంచాల వారి ఇలవేల్పు పెద అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం గురువారం కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ సందర్భంగా మూలమంత్ర హోమములు ,యంత్రములకు ప్రాణ ప్రతిష్ఠ ,వాస్తు పూజలు,గర్భబీజ,ధాతున్యాసం, విగ్రహ ప్రతిష్ఠ, హోమములు, పూర్ణాహుతి, శాంతి పూజలు గురుస్వామి కుంచాల శివారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు పెద అంకమ్మతల్లి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు , శివ నాగిరెడ్డి ,పిట్ల వేణుగోపాల్ రెడ్డి ,నక్కల వెంకటస్వామి ,కుంచాల శ్రీనివాసరెడ్డి, రత్నారెడ్డి, వెంకటరామిరెడ్డి, నాగేశ్వరరెడ్డి ,నాగబాబురెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల గ్రామ సభలకు ప్రత్యేక అధికారుల నియామకం

కనిగిరి, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం 2025-26 ఆర్థిక సంవత్స రానికి పనులు గుర్తింపు, ప్రణాళికలు తయారు చేయు టకు ఈ నెల 23న జరగనున్న గ్రామ సభల నిర్వహణకు గ్రామ పంచాయితీలకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు ఎంపిడిఓ ఎన్‌విఎల్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. తుమ్మగుంటకు ఎంపిడిఓ, బడుగులేరు, చల్లగిరిగల, గానుగపెంటకు ఈఓ పిఆర్డీ, ఎన్.గొల్లపల్లి, చాకిరాల, చిన అలవలపాడు, పిఆర్ ఏఈ, గురవాజిపేట, చీర్లదిన్నె ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, గుడిపాడు, తాళ్లూరు హౌసింగ్ ఏఈ, గోసులవీడు, పోలవరం ఏఓ, బల్లిపల్లి, తక్కెళ్లపాడు ఉపాధిపథకం ఈసి, దిరిశవంచ, యడవల్లి ఉద్యాన వన శాఖాధికారి, జమ్మలమడక, కృష్ణాపురం, వంగపాడు ఎంఈఓ 1, చిన ఇర్లపాడు, పేరంగుడిపల్లి ఎంఈఓ 2, ఏరువారిపల్లి పశు వైద్యాధికారి, బొమ్మిరెడ్డిపల్లి, పునుగోడు ఏపీఎంలను నియమించినట్లు ఎంపిడిఓ తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ గ్రామ సభల్లో ప్రజలు, రైతులు పాల్గొని ప్రజల ఉపాధి కొరకు సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు.

## ఆర్యవైశ్య యువజన సంఘం నూతన కమిటీచే ప్రమాణ స్వీకారం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం శ్రీ వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో బాపట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తూనుగుంట్ల శ్రీనివాసరావు, గౌరవ అధ్య క్షులు కొత్త మాసు సత్యనారాయణ జిల్లా కమిటీ సభ్యు ల సహకారంతో గురువారం బాపట్ల మండల ఆర్యవైశ్య యువజన సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేసి వారి చేత ప్రమాణస్వీకారం చేయించి, నియామక పత్రాలు అందజేశారు. బాపట్ల మండల ఆర్యవైశ్య యువజన సంఘం నూతన కార్యవర్గం: అధ్యక్షులు: నాళం సురేష్,, ఉపాధ్యక్షులు: పల్లపోతు అయ్యప్ప దిలీప్,ఇమ్మడిశెట్టి రాము, సెక్రటరీ: బొమ్మిశెట్టి ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ: వక్కల గడ్డ పవన్, మారం మణికంఠ, ట్రెజరర్: భాస్కరుని హేమంత్ లను నియమించారు. కార్యక్ర మంలో బాపట్ల జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు తమ్మన పవన్ కుమార్, ఎండూరు సత్యనా రాయణ, కొంజేటి రమేష్, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ బాపట్ల పట్టణ ఆర్యవైశ్య సంఘాన్ని కి సహాయ సహకా రాలు, సేవా కార్యక్రమాలు, ఆర్యవైశ్యుల అభివృద్ధికి పాటుపడతామని తెలియజేశారు.

# ఘనంగా కామ్రేడ్ దివి సాయిబాబు 18వ వర్ధంతి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రేపల్లె డివిజన్ కార్మిక నేత,కామ్రేడ్ సాయిబాబు 18వ వర్ధంతి ని గురువారం భట్టిప్రోలు రథం సెంటర్ వద్ద ఘనంగా నిర్వహిం చారు. సిఐటియు మండల అధ్యక్షురాలు రమాదేవి, చేనేత సంఘం సీనియర్ నాయకులు శ్రీనివాసరావులు సాయిబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఆనతరం చేనేత కార్మిక సంఘం బాపట్ల జిల్లా నాయకులు ము రుగుడు సత్యనారాయణ మాట్లాడుతూ కామ్రేడ్ దివి సాయిబాబు రేపల్లె సీఐటీయూ,చేనేత కార్మిక నేతగా పాత రేపల్లే తాలూకా ప్రాతంలో కార్మిక,రైతాంగ,వ్యవసాయ కార్మిక,చేనేత కార్మికులు ఉద్యమాల్లో అనేక పోరాటాలు తుదిశ్వాస విడిచేవరకు పనిచేశారు.విద్యార్థి దశ నుండే విద్యార్థి ఉద్యమాల్లో చురుగ్గా పనిచేశాడన్నారు.ప్రజాసమస్యల పై పాత రేపల్లే తాలూకా ప్రజా పోరాటాలలో అనేక సార్లు అరెస్టులు కూడా అయ్యారని,ఆనారోగ్యం ఉన్నప టికీ ప్రజల్లో ఉండి చివరి వరకు ఎర్రజండాని విడవని ఆదర్శప్రాయుడన్నారు. సాయిబాబు చిన్న వయసులో ఆనారోగ్య సమస్యతో చనిపోవటం రేపల్లె ప్రాంత కార్మిక ఉద్యమానికి పెద్దలోటన్నారు.దేశవ్యాప్తంగా కార్మికుల సమస్యలపై ఇచ్చే పిలుపులను అందుకుని ప్రజ సమస్యలుపై నిరంతరం పోరాటాలు నిర్వహిం చేవాడు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు హక్కు లు లేకుండా చేస్తున్నారని లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికుల రక్షణగా ఉండే చట్టాలను రద్దుచేస్తున్నారు. పనిగంటలను పెంచుతు న్నారని,పెరుగుతున్న ధరల గురించి మాట్లాడకుండా రోజువారి విద్యుత్, గ్యాస్,పెట్రోలు,డీజిల్ నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ కార్మికులపై భారాలు మోపుతూ,మావి సంక్షేమ ప్రభుత్వాలు అని ప్రచారం చేసుకొంటు న్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్నపుడు ప్రజలుపై బారాలు పడానివ్వం కార్మికుల పోరాటాల శిభిరాల వద్దకు వచ్చి మద్దతు ఇచ్చి ఎన్నికలు ముందు హామీలు ఇచ్చి ఇప్పుడు కార్మికులకు హామీల గురించి మాట్లాడ కుండా,చేనేత కార్మికుల ఉచిత విద్యుత్ గురించి మాట్లాడకపోవడం ప్రజలని మోసంచే యటమే.ఎవరు అధికారంలో ఉన్న ప్రజల మీద భారాలు పడే సమస్య లపై కార్మికులందరూ ఐక్యంగా ఉండి పోరా టాలు చేస్తూ పోరాడాలని కోరారు.వర్ధంతి సభలో సిఐ టియు మండల అధ్యక్షురాలు రమాదేవి,చేనేత కార్మిక సం ఘం నాయకులు బట్టు నాగమల్లేశ్వరవు, గోపాల్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దానియేలు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పి మనోజ్ కుమార్ అంగన్వాడీలు,ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ లో గిరిజనులకు కొలువుకి ఆహ్వానం

బాపట్ల, మేజర్‌న్యూస్: గిరిజన సంక్షేమ శాఖ ఆంధ్ర ప్రదేశ్, విజయవాడ. బాపట్ల జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం బాపట్ల జిల్లాలో గిరిజనులు 10 వ తరగతి లేక ఇంటర్మీడియట్ నందు ఉత్తీర్ణులై ఇంగ్లీష్ భాష చదవటము, వ్రాయగల నైపుణ్యము కలిగి ఉన్న. అర్హులైన యువతి యువకులకు కొరకు SK Safety Wings (P) Ltd., KL Groups, Sec underbad వారి సౌజన్యంతో జాబ్ మేళ నిర్వహించి ఎంపిక చేసి ఉద్యోగ అవకాశము కల్పించబడును.ఎంపిక చేయబ డిన అభ్యర్థులకు ప్యాకింగు, స్కానింగ్, లోడింగ్, అన్ లోడి ంగ్ వంటి ఉద్యోగ అవకాశములు కల్పించుచూ వారానికి 5 రోజులు షిఫ్ట్ ల వారీగా(పగలు, రాత్రి) నెలకి రూ. 17,000/- లు జీతముతో (పి.ఎఫ్ ం ఈ ఎస్ ఐ) వీటితో పాటు ఓవర్ టైం చేసినవారికి అదనపు వేతనం ఇస్తారు.కావున, పై తెలిపిన విధముగా ఈ జిల్లా నందు అర్హులైన నిరుద్యోగ యువతి, యువకులు ఉద్యోగముల కొరకు ఆసక్తిగల వారు తేది.30.08.2024 వ తేదిన ఉదయం 10.00 గంటలకు సమీకృత వసతి గృహసము దాయము, మండల రెవిన్యూ కార్యాలయము ప్రక్కన బాపట్ల నందు నిర్వహించు జాబ్ మేళాలో తప్పక హాజరు కావలసినదిగా కోరడమైనది. .

గమనిక:- 1. దరఖాస్తు లేక బయోడేటా తోపాటు 10 వ తరగతి లేక ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సర్టిఫికెట్లు.

2. కుల ధృవీకరణ పత్రము మరియు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, రెండు పాస్ పోస్ట్ సైజు ఫోటోలు

3. వయోపరిమితి 18 సం,,ల నుండి 41 సం,,ల వయస్సు లోపు వారు అర్హులు అని తెలిపారు.ఎంపిక అయిన అభ్యర్థుల డ్యూటీ సమయములో ఉదయం షిఫ్ట్ గం.8.30 ని ల నుండి సాయంత్రంగం. 6.30 ని,,ల వరకు, రాత్రి షిఫ్ట్ సాయంత్రం 6.30 ని,,ల నుండి ఉదయం 4.30 ని..ల వరకు, బ్రేక్ %ం% మయం 30 నిమిషములు, లంచ్ బ్రేక్ & టీ బ్రేక్ 30 నిమిషములు, 02 రోజుల ఒక వారం లో వీక్ ఆఫ్ ప్రతిరోజు ఒక గంట ఓ.టి, 01 గంట బ్రేక్, మగ, ఆడవారికి రొటేషన్ షిఫ్ లు. నైట్ షిఫ్ట్ మహిళా ఉద్యోగులకు ఎస్కార్ట్ తో ఇంటివద్ద దిగబెట్టుటా, మెడికల్ ఇన్సూరెన్స్ ఒక లక్ష రూపాయల వరకు, ఆక్సిడెంట్ ఇన్సూరెన్స్ రూ.5.00 లక్షలు వరకు, ఒక సంవత్సరములో 36 సెలవులు ఉచిత ట్రాన్స్పోర్ట్ హాజరు ఇన్సెంటివ్, 06 వ రోజు ఓవర్ టైం పీ, అనుభవం సర్టిఫికేట్, తల్లి పిల్లల ఆరోగ్యము చూచుట, 31 వ తేదిన జీతం, ఆడవారికి మేన్సురల్ లీవ్ అర రోజు సౌకర్యములు కల్పించబడును. అర్హులైన గిరిజన యువతి యువకులు తమ ధరఖాస్తు సర్టిఫికేట్లతో తేది. 30.08.2024 న జరుగు జాబ్ మేళ కు హాజరు కాగలరని తెలియజేశారు.

# నత్రజని వాడకంలో రైతులు మెళకువలు పాటించాలి



నగరం, మేజర్‌న్యూస్: రైతులు తమ వరిపొలాల్లో కాంప్లెక్స్ రూపంలోగానీ యూరియా రూపంలోగానీ నత్రజని వాడాలని, మూడు సమభాగాలుగా చేసి నాటుకు ముందు దమ్ములో, దుబ్బుచేసే సమయంలో, అంకురం దశలో, బురద పదునులో నత్రజని సమానంగా వెదజల్లి 36-48 గంటల తర్వాత పలుచగా నీరు పెట్టాలని స్థానిక మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు అన్నారు. గురువారం మండల పరిధిలోని అద్దంకివారిపాలెంలో రైతు సేవా కేంద్రా న్ని ఆయన సందర్శించి, జీఏపీ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. రమేష్‌బాబు మాట్లాడుతూ పోషకాల మోతా దు, రకాల కాలపరిమితి, నేల స్వభావం, భూసారం, మొక్క ల సాంద్రత, పద్దతులను బట్టి మారుతూ ఉంటుం దన్నారు. 50 కిలోల యూరియాకి 10 కిలోల వేపపిండి లేక 250 కిలోల తేమ కలిగిన మట్టిని కలిపి రెండు రోజులు నిల్వ వుంచి వెదజల్లితే నత్రజని వినియోగం పెరుగుతుం దన్నారు. నాట్లువేసిన సమయంలో 5 సెం.మీ. నీరు నిల్వ కట్టాల న్నారు. పైరు దుబ్బు చేయటం పూర్తయ్యే వరకు 2 లేక 3 సెం.మీ. నీరు ఉండేలా రైతులు చూడాలన్నారు. దుబ్బుచేసే సమయంలో కాంప్లెక్స్ ఎరువులు వాడకూడ దన్నారు. తొలుత వీఏఏలతో కలసి రమేష్‌బాబు వరినాట్లు వేసిన పొలాలను పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య, వ్యవసాయ విస్తరణాధికారి కె. నాగశ్రీని వాసరావు, ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులు కె. వంశీకృష్ణ, కె. నాగవీరవరప్రసాద్, టిడీపీ నాయకులు చిర కాల చలమయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 25న మాలల విస్తృత స్థాయి సదస్సు జయప్రదం చేయాలి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: ఈనెల 25న మాల మహాసభ మాల మహానాడు, మాల యువసేన, మాల సంఘాల, దళిత సం ఘాల జేఏసీ ఆధ్వర్యంలో హలో మాల ఛలో విజయవాడ మాలల విస్తృత స్థాయి సదస్సును జయప్రదం చేయండని దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంగళరావు, పి.వి.రావు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు దారా అంజయ్యలు తాళ్ళూరు వచ్చిన సంద ర్భం గా పిలుపునిచ్చారు. ఈనెల 25వ తేది ఆదివారం ఉద యం 10గం. నుండి సాయంత్రం 5గం.ల వరకు ఎస్సీ, ఎస్ టి వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన క్రిమిలేయర్ తీర్పు ను పునః పరిశీలించాలని, మోడి నక్క జిత్తులను వ్యతిరే కిస్తూ మాలల భవిష్యత్తు ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి మాల కార్య కర్తలు, మాల సంఘాల నాయకులు, మాల మేధా వు లు, మాల విద్యార్థులు, మాల స్త్రీలు, మాల ఉద్యోగులు, అంబే డ్కర్ వాదులు పాల్గొని భాగస్వాములు కావాలని కోరారు.

## జిల్లా గొర్రెల సహకార సంఘం అధ్యక్షునిగా తోడేటి గోపి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా గొర్రెల సహకార సంఘం అధ్యక్షు డుగా నియమితులైన తోడేటి గోపి, సభ్యు లు నంబుల కొండయ్య, రామకృష్ణలు బుధవారం సాయంత్రం భాధ్యతలు చేప ట్టారు. ఈ సందర్భంగా ఒంగోలులోని జిల్లా కార్యాలయంలో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ బేబి రాణి, అధికా రుల సమక్షంలో భాధ్యతలు స్వీకరించా రు. అనంతరం పలువురు ఉద్యోగులు, సిబ్బంది అధ్యక్షుడు గోపికి అభినందన శు భాకాంక్షలు తెలిపారు.

## నూతన ఎస్సైగా నాగమల్లేశ్వరరావు



టంగుటూరు, మేజ ర్‌న్యూస్: మండల ఎస్సైగా వి.నాగమ ల్లేశ్వరరావు గురు వారం బాధ్యతలు స్వీకరించారు. నాగ మల్లేశ్వరరావు ముండ్లమూరు ఎస్సైగా పనిచేస్తూ బదిలీపై టంగుటూరుకు వచ్చారు. టంగుటూరులో ఎస్సైగా పని చేస్తున్న పున్నారావును జరుగుమల్లి ఎస్సై గా బదిలీ చేశారు. టంగుటూరు ఎస్సైగా బాధ్య తలు స్వీకరించిన నాగమ ల్లేశ్వర రావుకు టంగుటూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## చిరు జన్మదిన వేడుకలు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ఛందో లు గ్రామములో మెగాస్టార్ చిరంజీవి పుట్టి నరోజు వేడుకలు తెలుగుదేశం పార్టీ జనసే న నాయకులు బీజేపీనాయకులు కలసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో బాపట్ల జనసేన సమనయకర్త నామన వెంకట శివన్నారాయణ పాల్గొని, కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ పిట్టలవానిపాలెం మండల అధ్యక్షులు, దాదా, తెలుగుదేశం పార్టీ నాయకులు మస్తాన్ బేగ్, షేక్ సలీం, షేక్ అన్వర్, జన సేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ జండా ఆవిష్కరణ

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని నర్సాపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సాపురం గ్రామ ప్రజలు మహిళలు భారీ ఎత్తున ఎరిక్షన్ బాబుకి ఘన స్వాగతం పలికారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు. నర్సాపాలెం గ్రామ ప్రజల ప్రేమ మర్చిపోలేని జ్ఞాపకమని ఎరిక్షన్ బాబు తెలిపారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకలో దద్దాల

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పల పాడు గ్రామంలో గిద్దావారి వివాహ కార్యక్రమంలో గురువారం కనిగిరి వైసీపీ ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, పలువురు నాయకులు పాల్గొని పెండ్లికుమార్తెను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దద్దాల నారాయణ వెంట కటికాల వెంకటరత్నం స్థానిక నాయకులు పాలగుళ్ల రత్నారెడ్డి, షేక్ నాయబ్, గిద్దా కుటుంబసభ్యులు, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## చీటి రుసుం కట్టలేదని వ్యక్తిపై దాడి



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రామన్నపేట పంచాయతీ పరిధిలోని కొత్త కాలవ వద్ద చేపలు అమ్ముకునే వారి దగ్గర పంచాయతీ వారి అనుమతులతో గుత్తి కుమార్ 20 రూపాయల నుండి 100 రూపాయల వరకు వసూలు చేస్తారు. అయితే చాపలు క్లీన్ చేసి బ్రతికే వారిని కూడా వదలకుండా రుసుం వసూలు చేయడం అలవాటుగా పెట్టుకున్న కుమార్ బుధవారం పటాన్ అల్లా బషీర్ అనే వ్యక్తి చీటి అమౌంట్ ఇవ్వలేదని దుర్భాషలాడుతూ కిందపడేసి గుండెలపై కాలితో తన్నినట్లుగా బాధితుని భార్య వాపోయింది. రెక్కడితే డొక్కాడని మా బ్రతుకులకు కూలీ డబ్బులు కూడా బలవంతంగా వసూలు చేస్తున్న ఈ దౌర్జన్యదారుల నుండి మమ్మల్ని కాపాడే అధికారులు లేరా అంటూ తన గోడును వెళ్ళబోసుకుంది.



## జాతీయ రహదారిపై విజిబుల్ పోలీసింగ్

వేటపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు వేటపాలెం ఎస్సై ఎం.వెంకటేశ్వర్లు గురువారం ఎన్ఎహ్ 216 జాతీయ రహదారిపై విజిబుల్ పోలీసింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. యాక్సిడెంట్లు, ప్రాణ నష్టం జరగకుండా చూడటమే దీని ముఖ్య ఉద్దేశమని అన్నారు.

# ఘనంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు



దర్శి, మేజర్‌న్యూస్: సమాజం రియల్ హీరో మెగాస్టార్ అని, సేవకు మారు పేరు చిరంజీవి అని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శిలోని గొట్టిపాటి లక్ష్మి నివాసం వద్ద చిరంజీవి జన్మదిన వేడుకలు అభిమానులు మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ అందరికీ అన్నయ్య ఆపద్బాంధవుడు సినీ చరిత్రలో సరికొత్త రికార్డులు సృష్టించిన మెగాస్టార్ చిరంజీవి జన్మదినం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవుడు వలె సహాయం చేసే రియల్ హీరో చిరంజీవి. కేరళలో జరిగిన తుఫాను బాధితులకు అందరికంటే మిన్నగా ఐదు కోట్లు ఆర్థిక సహాయం అందించిన ఆపద్బాంధవుడు చిరంజీవి అని గొట్టిపాటి లక్ష్మి అన్నారు.. అలా ఎన్నో సంఘటనల్లో ప్రజల కోసం ఆపదలో ఉన్న వారిని ఆదుకొనే గొప్ప వ్యక్తిత్వం ఉన్న చిరంజీవి జన్మదిన సందర్భంగా మన దర్శి పట్టణంలో మెగా అభిమానుల సందడి మధ్య కేక్ కట్ చేయడం నేను ఎంతగానో గర్వపడుతున్నాను. చిరంజీవి లాంటి వారు సినిమాలలోనే కాకుండా సమాజం కోసం సమాజ హితం కోసం పాటుపడే గొప్ప వ్యక్తిగా కొనియాడారు. నిన్న జరిగిన ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి పరోక్షంగా అండదండలిచ్చి ఆయన అభిమానులను మన ప్రభుత్వాన్ని ఏర్పడేందుకు చిరంజీవి అన్నయ్య సహకరించారు. ఆయన సహకారాన్ని మనం మర్చిపోలేము ఆనాడు ఎన్టీఆర్, ఏఎన్నార్, సూపర్ స్టార్ కృష్ణ ఈనాడు చిరంజీవి రియల్ హీరోలుగా చెప్పవచ్చని గొట్టిపాటి లక్ష్మీ వివరించారు. ఆటో సినిమా రంగంలో ఇటు నిజ జీవితంలో మెగాస్టార్ చిరంజీవి అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గంలోని మెగాస్టార్, పవన్ కళ్యాణ్ అభిమానులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ



కనిగిరి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని 5 గురు దివ్యాంగులకు పట్టణంలోని మానవతా సేవా సమితి ఆధ్వర్యంలో ట్రై సైకిళ్ళు గురువారం పంపిణీ చేశారు. సి.ఎస్.పురం గ్రామానికి చెందిన తోట వరప్రసాద్, పీసీపల్లి మండలం నేరుడుపల్లికి చెందిన కోడూరు బ్రహ్మయ్య,వెలిగండ్ల మండలం ఇమ్మడిచెరువుకు చెందిన పల్లె పోగు సాల్మన్ రాజు, మున్సిపాలిటీలోని చింతలపాలెంకు చెందిన అట్లూరి దయామని, రాజీవ్ నగర్ కాలనీకి చెందిన వంకథారా ఎలమందయ్యలకు దాతలు సహకారంతో ట్రై సైకిళ్ళు అందజేశారు. వాగిచర్ల వెంకటేశ్వర్లు కుమార్తె సుజిత, డాక్టర్ సిలార్ బాషా(వేములపాడు ), ముక్కు తిరుపతిరెడ్డి (టీచర్ ), మామిడి రమేష్ (ఫ్యాన్సీ షాప్ )ఆవుల భాస్కరెడ్డి (పూర్ణ ఇంజనీరింగ్ )లు ట్రై సైకిళ్ళు సమకూర్చారు. దాతలకు మానవతా సేవా సమితి సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా సేవా సమితి జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి శ్రీనివాసులు, కనిగిరి సంస్థ అధ్యక్షులు తానిగుండాల శ్రీనివాసులు, కార్యదర్శి మాంటిస్సోరి పిచ్చిరెడ్డి, ట్రెజరర్ వాగిచర్ల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ కెవి రమణారెడ్డి, రీజనల్ సెక్రటరీ ముక్కు బాల కృష్ణారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ పి.అరుణోదర్, డైరెక్టర్లు ఉమాకాంత్, టి.వంశీకృష్ణ, పి.వాణి, షేక్ కరిమున్నీసా, జగన్మోహన్రెడ్డి, పెద కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

### - అభిమానుల సమక్షంలో మెగాస్టార్ భారీ జన్మదిన కేక్ కట్ చేసిన శ్రావణి





పొదిలి,మేజర్‌న్యూస్: పద్మభూషణ్ మెగాస్టార్ కొణిదల చిరంజీవి 69వ జన్మదిన వేడుకలు గురువారం శ్రావణి యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో జిల్లా కాపు సంఘం నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు సమక్షంలో అంగరంగ వైభవం నిర్వహించారు.ఈ సంధర్భంగా స్థానిక దర్శిరోడ్డులో శ్రావణి ఎస్టేట్స్ గల వెంకటేశ్వర స్వామి ఆలయంలో మెగాస్టార్ జిరంజీవి పేరు మాద ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం చిన్నబస్టాండ్ సెంటర్‌లో మెగా ఫ్యామిలీ అభిమానులు,జనసైనికుల సమక్షంలో శ్రావణి వెంకటేశ్వర్లు చిరంజీవి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ,భారీ జన్మదిన కేక్‌ను కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు.అలాగే స్థానిక ప్రభుత్వ వైధ్యశాలలో రోగులకు పండ్లు,బ్రెడ్స్ అందజేశారు.ఈ సంధర్భంగా శ్రావణి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజారాజ్యం సమయంలో తనకు మోగా ఫ్యామిలీతో సత్సంబంధాలు ఉన్నాయన్నారు.రాష్ట్ర డిప్యూటి ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆలోచనా విధానం ఎంతో గొప్పదని,ఆయన అధ్యక్షతన పంచాయతీరాజ్ శాఖ పుంజుకుంటూ గ్రామ,గ్రామంలో జనసేన పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు.తాను చేసే ప్రతి కార్యక్రమానికి తనవంతు సూచనలు అందిస్తున్న మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ ఇమ్మడి కాశీనాధ్‌కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో ఏపి టూవీలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అధ్యక్షులు దాయనేని ధర్మ,శ్రావణి నారాయణ,మర్రిపూడి జనసేన అధ్యక్షులు మారిశెట్టి చంద్రశేఖర్,పట్టణ జనసేన నాయకులు మారబత్తిన స్వాములు,యుద్దం శ్రీను,శింగంశెట్టి శివ,సోమరౌతు ధర్మారావు,మోహన్‌క్రిష్ణ,ఆవుల పాపారావు,శిరిగిరి కళ్యాణ్,ముత్యం మహేష్,దరిమడుగు రమేష్,వెలిశెట్టి గౌతం,వెలుగోలు కొండలు,శ్రావణి యూత్ ప్రెసిడెంట్ కిషోర్,గజ్జలకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### పామూరు లో....



టిడిపి యువ నాయకులు పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్ ఆదేశాల మేరకు ఆకుపాటి మిత్రబృందం ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు కందుకూరు రోడ్డులోని గలసునందా వికలాంగుల సంక్షేమం కార్యాలయంలో గణంగా నిర్వహించారు. వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి మిత్ర బృందం, మాజీ వార్డు మెంబర్ నీరు కట్టు రసూల్, నక్క తిరుపతయ్య, రామ్మూర్తి, బ్రహ్మనాయుడు, గంజికుంట సుబ్రహ్మణ్యం, గంధం వీర నారాయణ, కటకం భాను, జంతిక శ్రీను, ఆఫ్రిధ్, గాడి మాలకొండయ్య, సునంద వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కందికట్టు హజరత్, వికలాంగులు, మెగాస్టార్ చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు.



## నూతన తాసిల్దార్ దిలీప్‌కుమార్‌ను కలిసిన టిడిపి నేతలు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: నూతనంగా బాధ్యతలు స్వీకరించిన హనుమంతునిపాడు తహశీల్దార్ బి.దిలీప్ కుమార్‌ను స్థానిక రెవిన్యూ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా రేషన్ కార్డు ద్వారా ప్రభుత్వం అందించే నిత్యావసరాలు పంపిణీ సక్రమంగా జరిగే విధంగా కృషి చేయాలని తెలిపారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి న్యాయమైన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు చీకటి వెంకటసుబ్బయ్య, కందుల వెంకటసుబ్బారెడ్డి, గాయం రామిరెడ్డి, దేవిరెడ్డి రాజారాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రాజరాజేశ్వరిదేవి సన్నిధిలో దారపనేని

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మోపాడు గ్రామానికి చెందిన ప్రముఖ బిల్డర్ దారపనేని సుబ్బారావు, మోపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు, తెలజాల ప్రసాదు, పచ్చవా బాబు, బింగి నారాయణలు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మొక్కుకున్న మొక్కును గురువారం తీర్చుకున్నారు. అమ్మవారికి ఉగ్ర నరసింహారెడ్డి పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనానంతరం గోశాలను సందర్శించి గోశాల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.




## క్విస్ ఇసిఇ హెచ్‌ఓడికి ఉపాధ్యాయ అవార్డు ప్రదానం

ఒంగోలు, మేజర్‌న్యూస్: యూనివర్శిటీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెఎన్‌టియుకె 2023-24 విద్యా సంవత్సరానికి ఉపాధ్యాయులకు ప్రశంసా పురస్కారాన్ని ప్రకటించింది. దీనికి సంబంధించి డా.సిహెచ్.హిమ బిందు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. జెఎన్‌టియు కాకినాడ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఈ నెల 20వ తేది ఎపిఎస్‌సిహెచ్‌ఇ ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ.కే.రామ మోహన్‌రావు, ముఖ్య అతిథిగా విచ్చేసిన కాకినాడ సీపోర్ట్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎం.మురళీధర్, జెఎన్‌టియుకె కాకినాడ వైస్ ఛాన్సలర్ ప్రొ.కే.వి.స్.జి మురళి కృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రశంసా పురస్కారంతో సత్కరించారు. 161 అనుబంధ కళాశాలల నుండి వివిధ విభాగాలలో అధ్యాపకులకు మొత్తం 10 అవార్డులు ప్రకటించబడ్డాయి వాటిలో ఆమె ఒకరు. ఈ సందర్భంగా క్విస్ కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డా.ఎన్.సూర్య కల్యాణ చక్రవర్తి, వైస్ చైర్మన్ డా.ఎన్. శ్రీగాయత్రి కళాశాల ప్రిన్సిపల్‌ని జెఎన్‌టియుకె కాకినాడ నుంచి అవార్డు పొందినందుకు అభినందించారు.

## జిల్లా షీప్ సొసైటీ అధ్యక్షుడు తోడేటి గోపికి సత్కారం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా షీప్ సొసైటీ అధ్యక్షుడుగా భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గురువారం మండలంలోని చెన్నపునాయునిపల్లె గ్రామంలో తోడేటి గోపిని మండల ఎపిటిఎఫ్ నాయకులు కలిసి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మాజీ ఎంపీపీ తోడేటి పెదఅల్లూరయ్య, తోడేటి గోపిలను సన్మానించి ఎపిటిఎఫ్ తరపున అభినందనలు తెలిపి భవిష్యత్తులో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ నాయకులు తోట శ్రీనివాసులు, షేక్ నాయబ్ రసూల్, డి.సుబ్బారాయుడు, కె.చెన్నయ్య, జి.రామకృష్ణ, షేక్ అహ్మద్, జి.వెంకటేశ్వర్లు, బి.చిననారాయణ, నన్నసాని గాంధీ, రఫీ ఉన్నారు.

## పెండ్లికుమార్తెను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఉగ్ర



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలం పాడు గ్రామపంచాయతీ తెలుగుదేశం అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్ కుమార్తె వివాహం సందర్భంగా గురువారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొని పెండ్లికుమార్తెను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి వెంట మండల తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి మల్లయ్యకు ప్రశంసా పత్రం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం నియోజకవర్గంలో మన టీడీపీ యాప్ ద్వారా ప్రజల కు సమాచారం చేరవేయు టలో టాప్ పర్ఫార్మర్‌గా ఉత్తమ ప్రతిభ కనబరచిన టి.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్యకు ప్రశంసా పత్రాన్ని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అందచేశారు.

## గ్రామసభలు నిర్వహించాలి

**- ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో లక్ష్మి**



కొల్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో జె .లక్ష్మి మాట్లాడుతూ 23 తేదీ శుక్రవారం అన్ని పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభలు నిర్వహించాలన్నారు. ఆన్లైన్ యాప్ ను ఏ విధంగా పెంచాలో ఆమె తెలిపారు.

# గుంతల రహదారి బాగుచేయండి సారూ!

- అడుగడుగునా గుంతలు.... అవస్థలు పడుతున్న ప్రజలు
- ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో పామూరు వెళ్లే ప్రధానరహదారి (శివాలయం నుండి పెట్రోలు బంకుల వరకు) గుంతలు గుంతలుగా ఏర్పడి ప్రమాదాలకు గురవుతున్నారని అధికారులు ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టితో రహదారిని బాగుచేయండి అని పలువురు కోరుతున్నారు. ఈ రహదారిలో అడుగడుగునా గుంతలు ఏర్పడి వాహనదారులు తీవ్రఇబ్బందులు పడుతున్నారని అంతేకాకుండా వర్షంపడితే పలువురు ప్రమాదాలకు గురవుతున్నారని గత ఐదు సంవత్స రాలుగా అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకున్న దాఖలాలు లేవని నూతనంగా రాష్ట్రంలో ఏర్పడిన టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రహదారులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నందున ఇప్పుడైనా సంభందిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి రహదారికి మరమ్మతులు చేయించి ప్రమాదాలు



జరగకుండా నివారించాలని పలువురు కోరుతున్నారు. రహదారి మరమ్మతులు విషయంపై గతనెలలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి దృష్టికి తీసుకువచ్చినా ఆర్,బి అధికారులు తమకు సంబంధం లేదని నేషనల్ హైవే అధికారుల పరిధిలో ఉన్నదని వివరించారు.రహదారి గురించి జాతీయ రహదారుల విభాగం ఎఇ సుమన్‌ను వివరణ కోరగా వారంరోజుల్లో రహదారి మరమ్మతులు చేయిస్తామని అదేవిధంగా మండల పరిధిలో జాతీయ రహదారి నిర్మాణం త్వరలోనే పూర్తవుతున్నట్లు వెంటనే మండలంలోని డిజిపేట సిఎస్ పురం పామూరు పట్టణాల్లో రహదారులను వేయించి రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తామని తెలిపారు.

## డ్రగ్స్‌కు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దు

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఈపురుపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై ఎం.శివకుమార్ ఆధ్వర్యంలో గురువారం డ్రగ్స్ గురించి అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. బాపట్ల జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ వారి ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా తమ జీవితాలను కాపాడుకోవాలన్నారు. డ్రగ్స్ గురించి సమాచారం తెలిసిన యెడల పోలీస్ వారికి డయల్ 100కి ఫోన్ చేసి తమ సమాచారాన్ని అందజేయవలేనన్నారు. వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయి అని చెప్పారు. ప్రస్తుత సమాజంలో యువత మత్తు పదార్థాలకు బానిసై వారి భవిష్యత్తును నాశనం చేసుకొని సమాజంలో నేరాల పెరుగుదలకు పాల్పడుతున్నారన్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా పెట్రేగి పోయిన డ్రగ్స్‌ను నియం త్రించాలనే ఉద్దేశంతో అధికార యంత్రాంగం రాష్ట్ర వ్యాప్తం గా కార్యక్రమాలు చేపడుతుందన్నారు.డ్రగ్స్ తీసుకోవడం వల్ల శరీరంలోని ప్రధాన అవయవాలన్నీ దెబ్బతిని ఆరోగ్యం కోల్పోయో పరిస్థితులు ఉన్నాయన్నారు. సమాజంలో చిన్న చూపు




అవమానాలు డ్రగ్స్ తీసుకునే కుటుంబానికి ఎదురవుతాయని తెలిపారు. డ్రగ్స్‌ను ఉక్కుపాదంతో అణిచివేయాలనే సంకల్పంతో ముందడుగు వేస్తున్నామ న్నారు. అమాయకులైన యువత ను ఆసరాగా చేసుకొని డ్రగ్స్ మాఫియా పేట్రేగిపోతుందని అన్నారు. చెడు వ్యసనా లతో జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా డ్రగ్స్ పైన గంజాయి, మద్యం, సిగరెట్టు మొదలైనటువంటి హానికరం ఉన్నటువంటి మత్తు పదార్థాల పైన అవగాహన కలిగి ఉండి మంచి సమాజ నిర్మాణానికి నాంది కావాలని ప్రజలకు సందేశాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సైగా అంకమరావు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మార్కాపురం మండల గ్రామీణ ఎస్సైగా అంకమరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీలో భాగంగా దోర్నాల ఎస్ఐగా పనిచేస్తూ మార్కాపురం రూరల్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రత విషయంలో తగు జాగ్ర త్తలు తీసుకుంటామని గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావచ్చని చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడేవారి పట్ల కఠినంగా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ అంకమరావు తెలిపారు.

## ఎస్సైగా నాగరాజు బాధ్యతలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముండ్లమూరు ఎస్సైగా వై.నాగ రాజు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ఒంగోలు డిటిసిలో పనిచేస్తూ బదిలీపై ముండ్లమూరుకు బదిలీ అయ్యారు. గతంలో ఇక్కడ ఇన్చార్జి ఎస్ఐగా పనిచేసిన నాగమల్లేశ్వర రావు టంగుటూరు ఎస్సైగా బదిలీ అయ్యారు. నాగరాజు మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రలు కాపాడటమే ధ్యేయంగా పనిచేస్తానని, చిన్నచిన్న గొడవలకు గొడవలుపడి స్టేషన్ చుట్టూ తిరగవద్దని అన్నారు. గ్రామాల్లో జూదాలు, కోడిపందాలు, పేకాటలు ఆడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## 18వ రోజుకు చేరిన శ్రావణ మాస పూజలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: శ్రావణమాస పర్వదినాలను పురస్కరించు కొని18వ రోజైన గురువారం పారాయణ కార్యక్రమం చీదెళ్ళ ఉమామహేశ్వరరావు-ధర్మపత్ని శ్రీదేవి దంపతుల గృహములో భక్తిశ్రద్ధలతో నిర్వహించటం జరిగిందని శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోమాత,భూమాత,ప్రకృతి మాత,దేశమాత, భారత మాత,సమస్త సృష్టికి మూలమైన మాత శ్రీమాత.శ్రీమాతే కామాక్షి మాత మూగవానికి మాట వచ్చేలా చేసిన తల్లి.ఆ మూగ కవి భావావేశంలో అమ్మ వారి దివ్య వైభవాన్ని వర్ణిస్తూ నూటొక్క శ్లోకం.అదే ఆర్య శతకం, అమ్మవారి పాదాలను వర్ణిస్తూ 103 శ్లోకాలు,అదే పాదారవింద శతకం, అమ్మ లీలలు వర్ణిస్తూ 102 శ్లోకాలు అదే స్తుతి శతకం,అమ్మవారి కటాక్షాన్ని వర్ణిస్తూ 101 శ్లోకాలు అదే కటాక్ష శతకం, అమ్మ వారి చిరునవ్వును వర్ణిస్తూ 101 శ్లోకాలు అదే మం దస్మిత



శతకం,ఈ మొత్తం కలిపి మూక పంచశతి అంటా రన్నారు. ఈ కార్యక్రమంలో మాటూరు గృహలక్ష్మి, హేమల త,బూర్లె హేమపద్మ, పాలకుర్తి నిర్మల, కన్యాకుమారి, సూర్యప్రభ, శ్రీవాణి,లక్ష్మీ ప్రసన్న,వాణి,సుశీల, ధనలక్ష్మి కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యం సాధనకు గ్రామ సభలతో శ్రీకారం: నామన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: జన సైనికులు, వీర మహిళలు, క్రియాశీల సభ్యత్వ వాలంటీర్లు, గ్రామ అధ్యక్షులు, మండల కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులందరూ గ్రామసభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు బాపట్ల జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ. ఈ సందర్భంగా శివన్నారాయణ మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం సాధనకు గ్రామసభలతో సాధ్యమవుతుందని ఈ మహొన్నతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని కోరారు. గ్రామ సభలో నిర్వహించి గ్రామాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. మన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ బాధ్యత వహిస్తున్న పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించబోతున్నారు. 23వ తేదీన అనగా నేడు రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి గ్రామ సభలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. పవన్ కల్యాణ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం మైసూరా వారిపల్లెలో పాల్గొంటారు. మన పార్టీ నాయకులు, శ్రేణులు సైతం టిడిపి, బీజేపీ నాయకులు, శ్రేణులతో సమన్వయం చేసుకొని గ్రామ సభల్లో పాలుపంచుకోవాలి. ఉపాధి హామీ పనులు ఆమోదం కోసం ఏర్పాటు చేసే సభలు ఇవి. ఏ గ్రామ పంచాయతీలో ఓటు హక్కు ఉంటుందో ఆ పంచాయతీ గ్రామ సభలోనే పాల్గొనాలి. గ్రామ సభలు విజయ వంతం అయ్యేలా చూడాలని అన్నారు.

## మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



పామూరు, మేజర్‌న్యూస్: సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మెగాస్టార్ చిరంజీవి ఫ్యాన్స్ పామూరు మండల అధ్యక్షులు సందాని ఆధ్వర్యంలో చిరంజీవి జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చిరంజీవి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి విద్యార్థినిలకు తినిపించారు. విద్యార్థినిలకు కూలింగ్ నీరు అందించేందుకు రూ.10వేలు విలువ కలిగిన ఫ్రీజ్ ను బహుకరించారు. ఈ కార్యక్ర మంలో చిరంజీవి ఫ్యాన్స్ మండల అధ్యక్షులు సందాని, జనసేన నాయకులు వెంగలశెట్టి బాబూరావు, వెంకట్, రామిసెట్టి సునీల్, గోస్ట్ సునీల్, మాలి, తిరుపాలు వాసు తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ ప్యానల్ ఏర్పాటుతో రైతులకు ఆదాయం

**- ఏపీసీపీ డీసీఎల్ ఛీఫ్ జనరల్ మేనేజర్ సుబ్బారావు**



మద్దిపాడు, మేజర్‌న్యూస్: రైతులు తమ పొలాల్లో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకుంటే ఆదాయం వస్తుందని ఏపీసీపీ డీసీఎల్ ఛీఫ్ జనరల్ మేనేజర్ డి.సుబ్బారావు తెలిపారు. మండల కేంద్రం మద్దిపాడు సబ్ స్టేషన్‌ను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు పంటలు పండించుకోవడానికి నీరు ప్రధానంగా మారిందన్నారు. ప్రత్యేకంగా ప్రకాశం జిల్లాలో వర్షపాతం తక్కువగా నమోదు అవుతున్న క్రమంలో వ్యవసాయం పూర్తిగా బోర్లపై ఆధార పడవలసిన పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈనేపథ్యంలో విద్యుత్ ఉత్పాదకతను పెంచడానికి ఏపీడీపీసీఎల్ సోలార్ ప్యానల్స్ ఏర్పాటును ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈక్రమంలో సబ్ స్టేషన్కు కిలో మీటర్ దూరంలో ఉన్న రైతులు తమ పొలాలలో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకోవడానికి కార్పొరేషన్‌కు లీజుకు ఇస్తే ఎకరాకు 30 వేల రూపాయలు ఇవ్వడానికి తాము సిద్దంగా ఉన్నామని తెలిపారు. లీజు రెండు సంవత్సరాలకు ఒక సారి రెగ్యులర్ చేస్తూ లీజును పొడిగిస్తామని చెప్పారు. ఐదు సంవత్సరాల కాలపరిమితి లో వ్యవసాయ దారుడు వద్దు అనుకుంటే వారికి పొలం తిరిగి ఇచ్చి వేస్తామని ప్రతి రెండు సంవత్సరాలకు లీజు ఐదు శాతం పెంచడానికి అనుమతులు ఉన్నాయనీ పేర్కొన్నారు. రైతులు తమ పొలాల్లో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు రావాలనీ పిలుపునిచ్చారు. తమ పొలాలలో సౌరవిద్యుత్ ఏర్పాటు చేయడానికి ఇష్టపడే రైతులు తమ పాస్ పుస్తకాలతో స్థానిక విద్యుత్ శాఖ ఏఈనీ సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట ఒంగోలు ఎస్ఈ, సంబంధిత శాఖ అధికారులు, గ్రామ రైతులు ఉన్నారు.

## వివాహ వేడుకల్లో ప్రముఖ నేతలు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: పెద చెర్లోపల్లి మండలం మారెళ్ళ గ్రామం బడుగు జనార్దన్ లక్ష్మమ్మ కుమారుడు రవి వివాహ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడీపీఎస్ రాష్ట్ర నాయకులు చదలవాడ బాల గురవయ్య, మాలల ఐక్యవేదిక అధ్యక్షులు కలవకూరి శాంతరాజు, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎర్రజాల బాల నారాయణ, కనిగిరి నియోజకవర్గం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షులు కొటికల బాల బాదుర్ల, సిపిఐ నాయ కులు గొర్రెమోచ్చు రామారావు, మేకపాడు సర్పంచ్ బ్రహ్మయ్య, నూకతోటి మాలకొండయ్య, పెరికల వెంకటేశ్వర్లు, ఉన్నం కేశవ వెంగళరావు, గొర్రెమచ్చు తిరుపాలు తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా చేసే వారిపై కఠిన చర్యలు





### ఎస్పీ తుషార్ డుడి



బాపట్ల, మేజర్‌న్యూస్: ఉచిత ఇసుక విధానం గురించి ప్రజలకు అవగాహన కలిగించేందుకు, జిల్లాలో ఇసుక నిల్వలు ఎక్కడ ఉన్నాయి అను విషయాన్నీ తెలియపరిచేందుకు, ఇసుక అక్రమరవాణా, తవ్వకాలు నిర్వహిస్తే తీసుకునే చట్టపరమైన చర్యల గురించి గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి లు క్లుప్తంగా వివరించారు. ఎస్పీ మాట్లాడుతూ ఇసుక అక్రమ తవ్వకాలు నిర్వహించిన, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుక సరఫరా, రవాణాను ప్రభుత్వం మరింత కట్టుధిట్టం చేసిందన్నారు. ప్రతీ స్టాక్ పాయింట్ వద్ద చెక్‌పోస్టులను ఏర్పాటు చెయ్యడం జరుగుతుందన్నారు. వాహన తనిఖీలు ముమ్మరం చేస్తామన్నారు. వాహనాల రిజిస్ట్రేషన్ స్లిప్, బుకింగ్ స్లిప్ ఉన్న వాహనాలను మాత్రమే అనుమతించడం జరుగుతుందన్నారు. ఇవి లేకుండా ఇసుకను తరలించే వాహనాలపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడైన ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా జరుగుతుంటే స్థానిక పోలీస్ అధికారులకు (లేదా) టోల్-ఫ్రీ నంబర్ లు 100/112 లకు కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. జిల్లా ఎస్పీ ఇసుక అక్రమ తవ్వకాలను, అక్రమర వాణాను జిల్లాలో పూర్తిస్థాయిలో సమర్ధవంతగా అరికట్టాలనే లక్ష్యంతో ఇసుక అక్రమ తవ్వకాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రదేశాలను సందర్శించి తనిఖీ చేయవలసిందిగా అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్ ని ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ, సెబ్, పోలీస్, రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులతో గతంలో ఇసుక అక్రమ తవ్వకాలు జరిగిన ప్రదేశాలను, ఇసుక అక్రమ తవ్వకాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రదేశాలను పరిశీలించారు. కర్లపాలెం మండల పరిధిలోని చింతా యపాలెం, బోలాయపాలెం, నల్లమోతువా రిపాలెం, నర్రావారిపాలెం, దమ్మనవారి పాలెం, దుండివారిపాలెం, నక్కలవారిపాలెం, చీరాల మండల పరిధిలోని దేవినూతల, పుల్లయ్యపాలెం, కావూరివారిపాలెం తదితర గ్రామాల పరిధిలలో ఇసుక అక్రమ తవ్వకాలు జరగడానికి అవకాశం వున్న ప్రదేశాలను పరిశీలించారు. అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా జరగకుండా తీసుకోవలసిన చర్యలగురించి అధికారులకు పలుసూచనలు చేసినారు. అడిషనల్ ఎస్పీ తో పాటు బాపట్ల, చీరాల సెబ్ సిఐ లు, చీరాల రూరల్ సిఐ, చందోలు ఎస్.ఐ, కర్లపాలెం ఎమ్.ఆర్.ఓ, మైనింగ్ అధికారులు, తదితరులు ఉన్నారు.

# చంద్రన్న నాయకత్వంలో సుపరిపాలన దిశగా ఆంధ్రప్రదేశ్



అమృతలూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం లో సుపరిపాలన కొనసాగుతున్న దని తెలుగుదేశం పార్టీనేత డాక్టర్ ఖైతే పల్లిషాలెం రాజు పేర్కొన్నారు. గురు వారం విలేకర్ల సమావేశంలో మాట్లాడు తూ గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో పరి పాలన గాడి తప్పి అరాచకాలు పెట్రేగి పోయాయని, అట్టి పరిస్థితుల నుండి రాష్ట్రంలో సుపరి పాలన కొనసాగించేం దుకు చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని విడతలవారీగా అమలు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలియ జేశారు. గత ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా తయార యిందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు చక్కదిద్ది ప్రభుత్వ హామీల అమలు కు చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. కానీ ప్రతిపక్షం పార్టీలు మాత్రం చంద్రబాబు ఎన్ని కల హామీలను గురించి రాద్ధాంతం చేస్తూ దుష్ప్ర చారం చేస్తున్నాయని షాలెం రాజు విమర్శించారు. ప్రతిపక్ష పార్టీల విమర్శలకుతావు లేకుండా రాష్ట్ర అభివృద్దే దేయంగా ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పనిచేస్తున్నారని,వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఆధ్వర్యంలో నియోజక వర్గంలో అభి వృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నట్లు షాలెం రాజు తెలియ జేశారు. ఎవరు నియోజకవర్గంలోని ప్రధాన రోడ్ల అభివృద్ధికి ఎమ్మెల్యే ఆనంద బాబు ప్రణా ళికలు రూపొందిం చారని రానున్న రోజుల్లో నియోజ కవర్గంలోని అన్ని ప్రధాన రహదారులు అభివృద్ధి పరిచే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు షాలేమ్ రాజు వివ రించారు.

# ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు





పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని కంభాలపాడు లో మెగాస్టార్ చిరంజీవి 69వ జన్మదిన వేడుకలు శ్రీ అంకాలమ్మ తల్లి దేవస్థాన ప్రాంగణంలో గురువారం చిరంజీవి అభిమానులు ఘనంగా నిర్వహించారు. ముందుగా అభిమానులు అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెగాస్టార్ అభిమాని,తెలుగుదేశం పార్టీ నాయకుడు డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర మాజీ మంత్రివర్యులు, పద్మ విభూషణ్, మెగాస్టార్ కొణిదల శివ శంకర వరప్రసాద్ సినీ రాజకీయరంగంలో మచ్చలేని నాయకుడని, 150 సినిమాలలో నటించి, దేశవ్యాప్తంగా మూడువేల అభిమాన సంఘాలు స్థాపించి నేత్రదానం - రక్తదానం కార్యక్రమాలు చేపట్టారన్నారు. కరోనా సమయములో పేద ప్రజలకు ఆక్సిజన్ సిలెండర్లు సరఫరా చేయడమే కాకుండా, పేద సినీ కళాకారులకు ఆర్థికంగా చేయుతనిచ్చి అండగా నిలిచిన మహోన్నత వ్యక్తిత్వం కల్గిన మెగాస్టార్ చిరంజీవి అని కొనియాడారు.ప్రార్థించే పెదవుల కన్నా, సహాయం చేసే చేతులే మిన్న" అన్న పెద్దల సూక్తిని అనుసరించి ప్రతి ఒక్కరూ మెగాస్టార్ చిరంజీవిని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగు జాడల్లో నడవాలని కోరారు. అభిమానులు కేక కట్ చేశారు. శ్రీ అంకాళ పరమేశ్వరి అమ్మవారు చిరంజీవి గారికి నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలు ప్రసాధించాలని వేడుకు న్నారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి నరసింహారావు, డాక్టర్ నారపుశెట్టి నాయుడు, నేలటూరి డిబ్బారెడ్డి , గురిశెట్టి భార్గవ నాయుడు ,కల్లూరి రవికుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## గ్రామ సభలకు ప్రజలు హాజరు కావాలి

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో 23వ తేదీ గురువారం జరిగే గ్రామసభలను ప్రజలు విరివిగా పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వేటపాలెం ఎంపీడీవో ఎంవిఎస్ శర్మ తెలిపారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయం నుండి ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేయవలసిన పనులు చేయబడిన పనులు గుర్తించబడిన పనులకు సంబంధించి వివిధ పంచాయతీల్లో కేటాయించబడిన షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో జరిగే ఈ గ్రామ సభలకు పంచా యతీ కార్యదర్శులు, ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ సిబ్బంది నిర్వ హిస్తారని అన్నారు. ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, జాబ్ కార్డ్ లబ్ధిదారులు పాల్గొనాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శర్మ ఈ సందర్భంగా తెలియచేశారు.

# ఉచిత ఇసుక విధానం పై మార్గదర్శకాలు జారి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: ఉచిత ఇసుక విధానం అమలులో భాగంగా వాహనాల రవాణా చార్జీలను నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ప్రకటించారు. జిల్లాస్థాయి ఇసుక పర్యవేక్షణ కమిటీ సమావేశం గురువారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో జరిగింది. ఇసుక రవాణాపై అధికారులు, వాహన యాజమానుల అభిప్రాయాలను స్వీకరించిన తదుపరి చార్జీలను నిర్ణయించారు.ఇసుక అక్రమంగా తవ్వకాలు జరిపినా, అక్రమంగా రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం మార్గద ర్శకాలను అనుసరించి పనిచేయాలని ఆయన సూచించారు. ఉచిత ఇసుక విధానం సమర్థంగా అమలయ్యేలా అధికారులు పర్యవేక్షణ ఉండాలన్నారు. మండల స్థాయిలో ప్రత్యేక కమిటీలను నియమించి, ప్రత్యేకంగా నిఘా ఉంచాలని ఆయన చెప్పారు. ప్రజల అవసరాలకు తగినట్టుగా ఇసుక అందుబాటులో ఉందన్నారు. ఎవరికి ఎలాంటి సమస్య రానివ్వరాదని ఆయన సూచించారు. ఇసుక రవాణా చేసే వాహనాలకు యూనిక్ ఐడి ఉంటేనే అనుమతి ఇవ్వాలని, లేకుంటే సీజ్ చేయాలని ఆదేశం చారు. సచివాలయంలో సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని నిర్ణయించా మన్నారు. సమావే శంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, మైన్స్ ఏడి రాజేష్ , తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలు సద్వినియోగం చేసుకోవాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని 21 గ్రామపంచాయతీలో మహాత్మాగాంధీ ఉపాధి హామీ పనులకు సంబంధించి శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్.రామచంద్రరావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులను తెలుసుకోవడం కోసమే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామసభల్లో ప్రజా ప్రతినిధుల పాల్గొనాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకొని గ్రామాలు అభివృద్ధి పరుచుకోవాలన్నారు.

## పిఆర్‌కె ప్రసాద్‌ను సత్కరించిన రాంబాబు



చీరాల, మేజర్‌న్యూస్: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ప్రముఖ నటులు, నటశిక్షకులు, కవి, సంగీత విద్వాంసులు పిఆర్‌కె ప్రసాద్ బాబు జగజీవన్ పీఠం-పరిశోధకులు తేళ్ల రాంబాబు సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాంబాబు మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థులకు నట-శిక్షణ సంగీతం ద్వారా ప్రజ్ఞా పాఠవాలు భోదించి ఉన్నత స్థానంలో నిలిపారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.మనీంద్ర, డా.నంబూరు బాబు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌కు పెన్షన్ విరాళం



మార్టూరు, మేజర్‌న్యూస్: అన్నదానం విలువ తెలిసిన వాడిగా అన్న క్యాంటీన్‌ల కోసం తనకు వచ్చే పింఛన్ నుండి ప్రతి నెల రూ.1116 లు ఇచ్చేందుకు నిర్ణయిం చుకున్నట్లుగా మార్టూరు గ్రామానికి చెందిన శివాలయ అర్చకుడు నార్నెపాటి సాంబశివరావు తెలిపారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు చొరవతో తనకు పెన్షన్ మంజూరు అయిందని, చంద్రబాబు రాష్ట్రం కోసం పడుతున్న తపన, కష్టానికి ప్రజలందరూ మద్దతుగా నిలవాలని కోరుకుంటున్నాను. అందుకే నా వంతుగా ఏదో ఉడతా భక్తి సాయంగా ప్రతినెలా తనకు వచ్చే పింఛన్ నుండి ప్రతి నెల రూ.1116లు ఇచ్చేందుకు నిర్ణయించుకున్నట్లుగా తెలిపారు. గత 25 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం స్థానిక శివాలయంలో కార్తీక మాసంలో 3వేల మందికి అన్నదానం నిర్వహిస్తున్న తనకి అన్నదానం విలువ తెలుసునని అందుకే ఈ నిర్ణయం తీసున్నట్లుగా తెలిపారు.

## ఎమ్మార్వో రవికుమార్‌ని కలిసిన తిరుపతిరావు

యద్దనపూడి, మేజర్‌న్యూస్: మండల తహశీల్దార్ కాకి రవికుమార్ బాపట్ల జిల్లా పార్లమెంటు నియోజకవర్గం అధ్యక్షులు నలమాల తిరుపతిరావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు యద్దనపూడి మండల కార్యాలయంలో మండల తహశీల్దారు కాకి రవికుమార్‌ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను కలిసిన వారిలో అట్లూరి వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



# శుభకార్యాల్లో గుంటక, దద్దాల



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలో పలు పంచాయతీల్లో గురువారం జరిగిన శుభ కార్యక్రమాల్లో కనిగిరి నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్, ప్రకాశం జిల్లా జడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, మండల వైఎస్ఆర్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. మండలంలోని చెన్నంపల్లి గ్రామంలో జరిగిన గన్నవరం సర్పంచ్ మల్లెబోయిన నారాయణమ్మ కుమార్తె వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం కంకణంపాడు పంచాయతీ అగ్రహారం గ్రామంలో జరిగిన పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అక్కడికి వచ్చిన వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలతో ముచ్చటించి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, కనిగిరి నియోజక వర్గ ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, వై.నాగూర్ యాదవ్, దేవ సహాయం, కే.వెంకట్రామయ్య, మల్లెబోయిన రమణయ్య (ఉపాధ్యాయుడు) ఏలిక రమణయ్య, ఏలిక నారాయణ, గంజి రవీంద్రారెడ్డి, తాతపూడి నాని, తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు, గ్రామస్తులు పాల్గొని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత

### నూతన ఎస్ఐగా సుధాకర్ బాధ్యతలు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలంలో మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై వేముల సుధాకర్ అన్నారు. గురువారం సాయంత్రం కొత్తపట్నం ఎస్సైగా బాధ్యతలు చేపట్టడం జరిగింది. అనంతరం ఆయనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ తాను 2018 బ్యాచ్‌లో ఎస్సైగా బాధ్యతలు చేపట్టానని ఈపురుపాలెం, పుల్లలచెరువు తర్లుపాడు, మండలాల్లో ఎస్సైగా పనిచేసి బదిలీపై కొత్తపట్నం కు రావడం జరిగింది అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలను అనుసరించి నియమ నిబంధనలకు అనుసరించి పనిచేయడం జరుగుతుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపై, పాత నేరస్తులు, రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో శక్తివంచన లేకుండా కృషి చేస్తామని, రాత్రి సమయాల్లో ఒంటరిగా ప్రయాణించే మహిళల కోసం ప్రత్యేకనిఘా ఉంచుతామన్నారు.బస్టాండ్ సెంటర్లో ట్రాఫిక్ సమస్యలపై దృష్టి వహిస్తానని, కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిసరాలలో కూడా పోలీస్ ఫికెటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. అక్రమంగా ఇసుక తరలించే వారిపై ఉక్కుపాదం మోపుతానన్నారు. స్టేషన్ సిబ్బంది ఎస్సైను కలిసి అభినందించారు. అనంతరం జిల్లా అధికారులను కలుస్తామని అన్నారు. పోలీస్ అవసరము అయితే తన నెంబర్‌కు ఎల్లవేళలా 9121102126 ఫోన్ చేయవచ్చని ఎస్ఐ వేముల సుధాకర్ అన్నారు.

# నిర్లక్ష్యపు అధికారులపై చర్యలు తీసుకోండి

### జిల్లా కలెక్టర్ అన్సారియాకు సుజన్ మాదిగ ఫిర్యాదు



ఒంగోలు, మేజర్‌న్యూస్ :
ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్న జిల్లా అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను కోరారు. గురువారం సుజన్ మాదిగ కలెక్టర్ తమీమ్ అన్సారియాను కలెక్టర్ చాంబర్లో కలిసి మాట్లాడారు. పుల్లలచెరువు పి.హెచ్.సి డాక్టర్ నాగార్జున గౌడ్ ఉద్యోగినిలను వేధింపులకు గురి చేసిన ఘటనలో, విచారణ చేసిన డిఎంఅండ్‌హెచ్ఓ సురేష్ కుమార్, ఉద్యోగినుల వేధింపులపై జిల్లా కలెక్టర్‌కు ప్రాథమిక నివేదిక ఇవ్వలేదన్నారు. డాక్టర్ నాగార్జున గౌడ్ ఉద్యోగినులను రాయలేని భాషలో మాట్లాడుతూ అవమానిస్తున్నారని సుజన్ మాదిగ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. డిఎంఅండ్‌హెచ్ఓ కలెక్టరేట్‌కు తప్పుడు సమాచారం ఇస్తున్నారని, సాక్షాత్తు కలెక్టరుకు అబద్ధాలు చెబుతున్నారని సుజన్ మాదిగ తెలిపారు. ఎస్సీ ఉద్యోగిని తప్పుడు సర్టిఫికేట్ పెట్టిందని ఉద్యోగం నుంచి తొలగించిన అధికారులు, అదే తప్పు చేసిన 22 మంది సర్టిఫికేట్లను వెరిఫై చేసి, తప్పు చేసిన 22 మంది ఉద్యోగుల్ని కంటికి రెప్పలా కాపాడతానని డిఎంఅండ్‌హెచ్ఓ సురేష్ కుమార్ వారికి రాఖీ కట్టాడని సుజన్ ఎద్దేవా చేశారు. అందుకే 2020 ల్యాబ్ టెక్నీషియన్ నకిలీ సర్టిఫికేట్లు డిఎంఅండ్‌హెచ్ఓ మాయం చేశారన్నారు.

డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలో 2020 నోటిఫికేషన్ తాలూకూ అప్లికేషన్లన్నీ మాయమయ్యాయని సుజన్ ఫిర్యాదు చేశారు. సుజన్ ప్రస్తావించిన అంశాలను విన్న కలెక్టర్ తాను నివేదిక తెప్పించుకొని కఠిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కలెక్టర్‌ను కలిసిన దళిత నేతలు నీలం నాగేంద్రం, దారా అంజయ్యలు ఉన్నారు.

# రైతులు ఈ-పంట నమోదు చేయించుకోవాలి : వ్యవసాయ అధికారిణి పావని

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలం లోని రైతులు తమ పొలంలో వేసినటువంటి పంటలను సుబాబుల్, జామాయిల్, సరు గుడు, నువ్వులు, మిరప ఏ ఇతర పంటలు వేసిన పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిని పి.పావని గురువారం ఒక ప్రకటన ద్వారా కోరారు.

ఉచిత పంట బీమా, చేపించుకొని ఈ కేవైసీ రైతు భరోసా కేంద్రంలో వేయాలన్నారు. పంట నమోదు చేయించుకోవడం వల్ల పంటకు నష్టం జరిగి నప్పుడు పంట నష్టపరిహారం, ప్రభుత్వం మద్దతు ధరకు పంటను అమ్ముకోవడానికి, ఇన్సూరెన్స్‌కి ఉపయోగపడు తుందన్నారు.